నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 19, జనవరి 2024 16 పేజీలు

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి



16లో...

# మెగా ఆశలు






ప్రభాతవార్త, నల్లగొండ : ఆరేళ్ల తర్వాత మెగా డీఎస్సీపై రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుడడంతో ఉపాధ్యాయ శిక్షణను పూర్తి చేసిన అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించనున్నట్లు ప్రకటించడంతో నిరుద్యోగ అభ్యర్థుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. గత కొంత కాలంగా టీఆర్టీ, డీఎస్సీ నిర్వహించకపోవడంతో వందల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2007లో నిర్వహించిన ఉపాధ్యాయ నియామక (టీఆర్టీ) పరీక్ష అనంతరం గత ఏడాది మరోసారి అప్పటి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహణకు కసరత్తు ఫలించకపోవడంతో అభ్యర్థులో నిరాశ చెందారు.

2 లో..

**డీఎస్సీపై ప్రభుత్వం స్పష్టత**

**పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు**

**ఆనందం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు**



### ఎంపిఎల్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణ పనులను

# అడ్డుకున్న స్థానికులు

**ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణ చేపట్టొద్దని ఆందోళన**

చిట్యాల రూరల్, ప్రభాతవార్త: చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో ఉన్న ఎంపిఎల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాంజ్, ఐరన్ పరిశ్రమ విస్తరణ కోసం నేడు చేపట్టనున్న ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించొద్దని గురువారం పరిశ్రమ యాజమాన్యం ఏర్పాటు చేసిన టెంట్లు, బారికేడ్లను స్థానికులు ధ్వంసం చేసి పనులను అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు వెంటనే అక్కడకు వెంటనే చేరుకొని ఆందోళనకారులను చెదరగొట్టారు. పరిశ్రమ విస్తరణకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించొద్దని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఎంపిఎల్ పరిశ్రమ ఉత్పత్తి సామర్థ్యాన్ని 60వేల టిపిఏ నుండి 1.26 లక్షల టిపిఏకు పెంచేందుకు అదేవిధంగా ఉత్పత్తి ఆధారిత విద్యుత్ ప్లాంట్లను 5 నుండి 10 మెగావాట్లకు పెంచనున్నారు.

2లో...

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన రాంపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు



16లో...

తుర్కపల్లి ప్రభాతవార్త: 67వ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ స్టాప్ బాల్ పోటీలకు తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ నుండి ఈ నెల 17 నుండి 19 వరకు నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ నందు నిర్వహించిన




16లో...

## నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ జయబాబుపై ఈనెల 23న అవిశ్వాసం

**ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్..శిబిరాలకు వెళ్లనున్న కౌన్సిలర్లు**

నేరేడుచర్లటౌన్ జనవరి 18 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబుపై కౌన్సిలర్ల దరఖాస్తు మేరకు ఈనెల 23న అవిశ్వాస సమావేశాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు ఉత్తర్వులు జారీ చేశారు. నేరేడుచర్ల మున్సిపల్‌పరిధిలో 15వార్డులకు గాను 13వ వార్డు కౌన్సిలర్ చల్లా శ్రీలతారెడ్డి వైస్ చైర్మన్, కౌన్సిలర్ పదవులకు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో హుజూర్‌నగర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన విషయం విదితమే.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి



16లో...

తుర్కపల్లి,ప్రభాతవార్త: 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ జెండాగే హనుమంతు కొండిబా అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్పెషల్ సమ్మరీ రివిజన్లఓ భాగంగా ఫామ్ 6,7 దరఖాస్తుల వివరాలను

# ఎంపిఎల్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణ పనులను అడ్డుకున్న స్థానికులు

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో వెలిమినేడు, బొంగోని చెర్వు, పిట్టంపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల ప్రజలు ఇప్పటికే ఉన్న కాలుష్యమే కాకుండా మరింతగా కాలుష్య కోరల్లో చిక్కుకొని తీవ్ర అనారోగ్య సమస్యలతో పాటు గ్రామాలను ఖాళీ చేసే పరిస్థితి ఎదురవుతుందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ పరిశ్రమ నుంచి నల్లని దుమ్ము, ధూళి కణాలు విడుదల కావడంతో వ్యవసాయ భూములన్నీ మసిబారుతుండటంతో రైతుల వ్యవసాయం చేసుకోలేకపోతున్నారు. అంతేకాకుండా భూగర్భ జలాలు కలుషితమై బోర్లు వేసినచో నీరు రంగుగా మారుతుందని దీంతో ఆర్థికంగా నష్టాల బారిన పడుతున్నామన్నారు. ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వొద్దని గత కొన్ని రోజులుగా ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, చుట్ట ప్రక్కల గ్రామాలకు చెందినవారు జిల్లా కలెక్టర్, ఆర్‌డీవో కాలుష్య నియంత్రణ మండలి జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. అయినా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టేందుకు ఏర్పాటు చేస్తుండగా పలు గ్రామాల ప్రజలు పరిశ్రమ వద్దకు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. పరిశ్రమ పక్కన ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఏర్పాటు చేసిన బారికేడ్లను కూల్చివేశారు. ఆందోళనకారులు టెంటుకు నిప్పంటించారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే మంటలను ఆర్పి వేశారు. నార్కెట్‌పల్లి సిఐ టి.మహేష్ ఆధ్వర్యంలో చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి పోలీసు బందోబస్తు నిర్వహించారు. నల్లగొండ డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి పరిశ్రమ వద్దకు చేరుకొని పలు గ్రామాలు తమ ప్రాంతంలోని కాలుష్యకారకమైన ఎంపిఎల్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, అధనపు కలెక్టర్, ఆర్‌డిఓలతో మాట్లాడేందుకు కొంతమందిని వారిని కలిసేందుకు రావాలని, ఆందోళన విరమించాలని సూచించారు. దీంతో ఆందోళనకారులు నిరసన విరమించుకున్నారు.

**నేడు ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా**

చిట్యాల మండలం వెలిమినేడు శివారులోని ఎంపిఎల్ స్టీల్ పరిశ్రమ విస్తరణకు నేడు (శుక్రవారం) పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, అధనపు కలెక్టర్ సమక్షంలో జరగలసిన ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా వేయడం జరిగింది. ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక ప్రజలు, రైతులు, ఎన్జీవోలు అభిప్రాయం, సూచనలను మినిట్స్ రూపంలో కలెక్టర్ సమక్షంలో వీడియో రికార్డు చేసి ఎం.ఓ.ఈ.ఎఫ్(మినిస్ట్రీఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్)కు పంపనున్నారు. ప్రజాభిప్రాయంతో పాటు ఎంవోఈఎఫ్ అభిప్రాయం ఇచ్చిన సమాచారం మేరకు పరిశ్రమ విస్తరణ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలో వద్దో నిర్ణయిస్తారు.





## పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

### తహసీల్దార్ ప్రకాష్‌రావు



**మోతె, 18 జనవరి, ప్రభాతవార్త:**

వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజవర్గంలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ప్రకాష్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 2020 నాటికి డిగ్రీ పూర్తి చేసినవారందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదును ఫారం -18ని ఆన్‌లైన్‌లోకానీ , ఆఫ్‌లైన్లోకాని పూర్తి చేసి తహసీల్దార్ కార్యాలయంలో ఫిబ్రవరి 6 వరకు అందించాలన్నారు. గతంలో ఓటు నమోదు చేసుకున్నవారు కూడా ఇప్పుడు ఓటు నమోదు చేసుకోవాలన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



**దేవరకొండ, 18 జనవరి, ప్రభాతవార్త:**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను హైద్రాబాద్‌లోని ఆయన కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని ,అదేవిదంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధులను కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే బాలు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే వెంట దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహా, డిండి మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి ఉన్నారు.

## కరాటే టోర్నమెంట్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం స్పోర్ట్స్, జనవరి 18 - ప్రభాతవార్త:**

కొత్తగూడెంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ నెల 28వ తేదీన జరిగే 2024 కరాటే ఛాంపియన్‌షిప్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా, మాజీ కౌన్సిలర్ బత్తుల సురేష్, కరాటే ప్రెసిడెంట్ వాసు, రాజు, కరాటే కోచ్ మ్యూజిక్ సురేష్, నిర్వాహకుడు ఇంద్రాల శ్రీధర్‌లు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కరాటే క్రీడాకారులను కొత్తగూడెం వేదికగా ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కల్యాణలక్ష్మీ పథకం పేద ప్రజలకు వరం

**చుంచుపల్లి, జనవరి 18 - ప్రభాతవార్త:**

పేదరికంలో తమ ఆడపిల్లలకు వివాహం చేయలేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులకు కల్యాణలక్ష్మీ పథకం వరం లాంటిదని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని కమ్మ కల్యాణ మంటపంలో 9 మంది లబ్ధిదారులకు రూ.9 లక్షల విలువైన కల్యాణలక్ష్మీ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం అమలు చేసిన షాదీముబారక్, కల్యాణలక్ష్మీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరింత మెరుగుపర్చి అమలు చేయడం అభినందనీయమని అన్నారు. పేద కుటుంబాలు ప్రధానంగా మహిళల ఆర్థిక అవసరాలు గుర్తించి ప్రభుత్వం మహాలక్ష్మీ పథకాన్ని, ఆరు గ్యారెంటీ పథకాలు అమలుకు శ్రీకారం చుట్టిందని, అతిత్వరలో పూర్తిస్థాయిలో ఈ పథకాలన్నీ అమలులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద కుటుంబాలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, తహసీల్దార్ కృష్ణ, సర్పంచ్ గోవిందు, రెడ్డి రాము, సుగుణ, పద్మ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఆరీఫ్‌ఖాన్, భాగం మహేశ్వరరావు, వంగా వెకంట్, రాంజి, గుండు శ్రీరను, యాంద్ర మహేష్‌లు అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18 :**

పినపాక నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో ముందు డాలని, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాపు కార్యాలయం ప్రజాభవన్‌లో ఐటీడీఏ, పీఆర్ ఇంజనీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో జరుగుతున్న, పెండింగ్ పనుల వివరాలు తెలసుకున్నారు. కొత్తగా పనులకు ప్రతి పాదనలు తయారు చేయాలని, పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ, పీఆర్ ఆంజనీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఅర్ వర్ధంతి

### యుగపురుషుడు ఎన్టీఅర్: ఎమ్మెల్యే బిఎల్అర్





**మిర్యాలగూడ, జనవరి 18 ప్రభాతవార్త**

తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు యుగపురుషుడు అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. గురువారం ఎన్టీఅర్ 28వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఅర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ఎన్టీఅర్ చేసిన సేవలను కొనియడారు. మాజీ జడ్‌పి చైర్మన్ సిడి రవికుమార్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పనిచేసిన మహానేత ఎన్టీఅర్ అని కొనియాడారు. టిడిపి నాయకులతో పాటు అభిమానులు నాయకులు నివాళులర్పించి పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఅర్ చేసిన సంస్కరణలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్, బొంగరాల మట్టయ్య, బిజెపి ఇంచార్జి సాధినేని శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ చిలుకూరి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కమ్మ సంఘం అధ్వర్యంలో స్థానిక ఏరియా అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మువ్వా అరుణ్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, బిఅర్ఎస్ 1వ వార్డు ఇంచార్జి పూనాటి లక్ష్మినారాయణ, 6వ వార్డు బిఅర్ఎస్ ఇంచార్జి సాధినేని శ్రీనివాస్‌రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, టిడిపి పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, జడ రాములు, రాములుగౌడ్, రామలింగయ్యయాదవ్, చల్లా వెంకన్న, తిరందాస్ విష్ణు, మండల కన్వీనర్ చిలకల వెంకన్నయాదవ్, రాష్ట్ర దళిత అధికారప్రతినిధి నూకపంగ కాశయ్య, గంధం శ్రీనివాస్, రమేష్‌నాయక్, పచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోగా ఆశలు

(మొదటి పేజీ తరువాయి..)

**పుస్తకాలతో కుస్తి..**

కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం డీఎస్సీ నిర్వహణకు కసరత్తు ప్రారంభించడంతో జిల్లాలోని డీఎడ్, బీఎడ్ శిక్షణ పొందిన అభ్యర్థులు కొలువులే లక్ష్యంగా పుస్తకాలతో కుస్తీపడుతున్నారు. వందల సంఖ్యలో యువత సొంత గ్రామాలను వదిలి పట్టణాలకు వచ్చి గ్రాంథాలయాలు, కోచింగ్ కేంద్రాల్లో సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే పలు ధపాలుగా గత ప్రభుత్వం టీచర్ల పోస్టుల భర్తీపై చేసి ప్రకటనలతో చాలా మంది అభ్యర్థులు నెలల సన్నద్ధమయ్యారు. గత ప్రభుత్వం టీఆర్టీ నిర్వహించేందుకు ప్రకటనలు జారీ చేసి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుండగానే ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పరీక్షలు జరగలేదు.

**పదోన్నతులతో ..**

మోగా డీఎస్సీ నిర్వహిస్తే జిల్లాలో పోస్టులు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఉపాధ్యాయ పదోన్నతులతో పాటు ఉద్యోగ విరమణతో ఏర్పడిన ఖాళీల వంటి వాటితో ఖాళీల సంఖ్య పెరిగే అవకాశముంది. అలాగే బడిలేని ఊరు ఉండొద్దని, మూతపడిన పాఠాలలను తెరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించారు. దీంతో కూడా ఖాళీ పోస్టులు పెరిగే అవకాశం ఉంది.

**మూతపడిన వాటికి పూర్వ వైభవం..**

గ్రామాల్లో మూసివేసిన పాఠశాలకు పూర్వ వైభవం దక్కనుంది. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు జీరో ఎన్రోల్మెంట్ ఉన్న ప్రభుత్వ పాఠశాలలను అధికారులు మూసివేశారు. కానీ, ప్రతి గ్రామంలో పాఠశాల ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిడంతోన మూతబడిన పాఠశాలలు తెరుచుకోనున్నాయి.

# ప్రజల గుండెల్లో నిలిచిన ఎన్‌టిఆర్ - మండవ

గరిడేపల్లి,జనవరి 18 ప్రభాతవార్త

సినిరంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి చరిత్ర సృష్టించిన స్వర్గీయ ఎన్‌టిఆర్ ఉమ్మడి రాష్ట్ర ప్రజల గుండెల్లో చెర గని ముద్ర వేశారని తెలుగుదేశం పార్టీ హుజుర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్‌టిఆర్ 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సినిరంగంలో, రాజకీయ రంగంలో నెంబర్‌వన్‌గా ఏకైక వ్యక్తిగా ఎన్‌టిఆర్ నిలి చారని తెలిపారు. కొన్ని వర్గాల చేతిలోనే ఉన్న అధికారాన్ని బిసి, ఎస్సీ,ఎస్‌టి మైనార్టీ వర్గాలకు అందించిన ఎన్‌టిఆర్ పేదల పాలిట దేవుడిగా కీర్తించబడ్డారని తెలిపారు.వృద్దులకు పింఛను ప్రవేశపెట్టింది ఎన్‌టి ఆర్ ప్రభుత్వమే అనే విషయాన్ని ప్ర జలు గుర్తించాలన్నారు. ఆడపిల్లకు ఆస్తిలో సమానహక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ ఆశ యాలను ప్రతి ఒక్కరు సాధించాలని కోరరు. మొదట ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లుగౌడ్, టిఎన్‌టియుసి



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, హుజుర్‌నగర్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కస్తాల కనకరత్నం,తురక గోపి, తమ్మిశెట్టి రాములు, చింతలపాలెం మండల అధ్యక్షులు మేకల రామారావు యాదవ్, బాల్లు భాస్కర్, సైదులు, నాగయ్య, తెలుగు యువత నాయకులు మాచర్ల రవి, సీనియర్ నాయకులు పాతకోటి శ్రీనివా సరెడ్డి, అనంతు తిరపయ్య, పాండు సైదులు, మచ్చ యేసు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పిఏసిఎస్ చైర్మన్‌కి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

నూతనకల్,18జనవరి,ప్రభాతవార్త:

మండల పిఏసిఎస్ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టి బుధవారం



ప్రమాణస్వీకారం చేసిన మండల కేంద్రానికి చెందిన నాగం జయసుధ సుధాకర్‌రెడ్డిలను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ గజమాల,శాలువాతో గురువారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి,మండల యువజన కాంగ్రెస్ నాయకులు జటంగి గణేష్ యాదవ్,ఇరుగు కిరణ్, కొరివి గంగయ్య, బంటు బద్రి, బొల్క సైదులు యాదవ్, ముల్కలపల్లి గణేష్, కొంగల నరేష్, మరికంటి అశోక్,మన్యపురం ప్రవీణ్, సాయి,పాల్వాయి దిలీప్, నాగయ్య,మధుగౌడ్, నకరేకంటి మధు, ఏర్పుకొండ సురేష్, రాము,మహేష్, మట్టపల్లి గంగయ్య, రాజలింగం, శ్రీకాంత్, తండు శ్రీను, మధుగౌడ్, మొరిగాల రమేష్,ఉప్పుల మహేష్,లింగాల సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# 22న ప్రాణ ప్రతిష్ట బిజెపి రాముడికే

పెన్‌పహాడ్,18జనవరి,ప్రభాతవార్త:

ఈ నెల 22న అయోధ్యలో నరేంద్రమోడి చేతుల మీదుగా జరుగనున్న ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం బిజెపి రాముడికేనని , అయోధ్య రాముడికి కాదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. గురువారం ఆయన పెన్‌పహాడ్ మండల కేంద్రంలో ప్రకటన విడుదల చేశారు.అసంపూర్తిగా ,నిర్మాణ దశలో ఉన్న ఆలయంలో రాముని ప్రతిష్ట ఇంత హడివుడిగా చేయడం వెనుక సార్వత్రిక ఎన్నికలు ఉన్నాయని, గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో ముస్లీందేశాలను, కమ్యూనిస్టు దేశాలను బూచిగా చూపించి ఎన్నికల్లో లబ్ధి పొందారని, ఈ ఎన్నికల్లో కూడా పార్లమెంటుపై దాడి అనే నెపంతో ఎన్నికలకు



వెళ్లాలని చూస్తే అది వికటించిందని అందువల్లే ఇప్పుడు రాముడిని ఎన్నికల పావుగా వాడు కుంటున్నారని ఆయన విమర్శించారు.సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిజెపి యంత్రాంగం యావత్తు ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలోనే మోహరించిందని, మతం అనేది వ్యక్తిగతం అని , దాన్ని రాజకీయా ప్రయోజనాల కోసం ముడిపెట్టడం సరి కాదన్నారు. మతాన్ని వాడు కోవడం బిజెపికి కొత్త కాదని 1990 దశకంలోనే ప్రారంభం అయ్యిందని అన్నారు.రాముడు రాజకీయాలకు అతీతుడు కాదన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని, సుప్రింకోర్టు తీర్పు మేరకే మందిరాన్ని నిర్మించారు తప్ప ఎన్నికల కోసం కాదని ఓటర్లు గమనించాలన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్య,ఉద్యోగం,వైద్యం ప్రజలకు అందుబాటులోకి తేవడానికి ఎం చేశారని నరేంద్రమోడిని ఈ ఎన్నికల్లో ప్రశ్నించి ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరారు.ఆయన వెంట ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లబోయిన సింహాద్రి, తదితరులు ఉన్నారు.

# చదువులతల్లికి చేయూత

పెన్‌పహాడ్,18జనవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన గౌరబోయిన మైత్రిక సూర్యాపేటలోని ఎస్‌కెఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. చదువులో ముందున్నప్పటికీ తండ్రి గౌరబోయిన కృష్ణ కుటుంబ ఆర్థిక కారణాలతో స్కూల్ ఫీజ్ కట్టలేక ఇబ్బంది పడుతుండటంతో, విషయాన్ని తెలుసుకున్న గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు ముదిరెడ్డి రాజేష్ రెడ్డి చదువులతల్లి మైత్రికకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైత్రిక బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా బాలిక చదువుకోవడానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తానని కుటుంబ సభ్యులకు హామి ఇచ్చారు. తన దృష్టికి తీసుకువచ్చిన రాజేష్ యువసేన సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ యువసేన సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పి మహానేత ఎన్టీఆర్

...టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్

చండూరు,18జనవరి,ప్రభాతవార్త:

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ,ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పి మహానేత ఎన్టీఆర్ అని టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారని అన్నారు. సమాజమే దేవాలయం అని, ప్రజలే దేవుళ్లంటూ గొప్ప సిద్ధాంతంతో అధికారంలోకి వచ్చి కూడు, గూడు, గుడ్డ ఇచ్చి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించేలా ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. పేదల గుండెల్లో గూడు కట్టుకున్న ఆరాధ్యుడు ఎన్టీఆర్ అని అన్నారు. మహిళలకు, బిసిలకు రిజర్వేషన్‌లు కల్పించి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన నాయకుడని సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్‌ను మరువలేమని , ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల



పార్టీ అధ్యక్షుడు ఎర్రజల్ల లింగయ్య,పార్లమెంటు పార్టీ నాయకులు మక్కెన అప్పారావు, ఎండి షరీఫ్, నాయకులు గంట అంజయ్య, మారగోని పాపయనయ, తోకల యాదయ్య, కొలను వేణుగోపాల్‌రెడ్డి ,కావలి భిక్షం,సాయం రాములు, గండూరి మురళి, జేమ్స్,అనిల్‌కుమార్, దుబ్బాక స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులోపడి వృద్ధుడు మృతి

పెన్‌పహాడ్,18జనవరి,ప్రభాతవార్త:



పశువుల కాపరిగా వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులోపడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెంది న ఎడ్ల మత్తయ్య(50) వివాహం కాని బుద్ధిమాంద్యం కల వ్యక్తిగత గ్రామానికి చెందిన గాయం నర్సిరెడ్డివద్ద గత 3సంవత్స రాలుగా పశువుల కాపరిగా చేరాడు.కాగా రోజుమాదిరిగానే పశువులను మేపడానికి వెళ్లి బుధవారం సాయంత్రం పశువులు చెరువులో నీళ్లు తాగడానికి వెళ్లగా , వాటిని తోలుకరావడానికి చెరువులోకి దిగగా, చెరువులోతుగా ఉండటంతో కాళ్లకు నాచు కంపచెట్లు అడ్డుపడగా, ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. గురువారం ఉదయం చెరువులు మృత దేహం లభ్యమయ్యింది. మృతుడి తమ్ముడు ఎడ్ల బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

నడిగూడెం,జనవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దివంగత ఎన్‌టిఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహి ంచారు. బృందావనపురం, రామచంద్రాపురం, కరివిరాల గ్రామాల్లో ఎన్‌టిఆర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు.బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని నాయకులు అనారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంతగాని శ్రీనివాస్, నా యకులు పిచ్చయ్య, దుర్గయ్య, ఆంజనేయులు, వీరబాబు, సత్తార్, నర్సయ్య, శ్రీనివాసరెడ్డి, కోదండరాంరెడ్డి, సైదులు, లాలు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మున్సిపల్ చైర్మన్ రాజు జన్మదిన వేడుకలు





**చౌటుప్పల్, జనవరి 18 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ చైర్మన్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఆయన కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పారిశుద్య సిబ్బందికి సమకూర్చిన నూతన వస్త్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమక్షంలో తన జన్మదిన వేడుకలను జరుపుకోవడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు గజమాలలు, పూలమాలలు, షాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పట్టణంలోని అమ్మా..నాన్న అనాధ ఆశ్రమంలోని అనాధలకు అన్నదానం చేశారు. చెర్వుగట్టు ఆలయంలో అన్నదానం చేశారు. సుర్కంటి వెంకట్‌రెడ్డి ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.బాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, రాజ్యలక్ష్మీ, అంతటి విజయలక్ష్మీ, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, సుల్తాన్ రాజు, ఉబ్బు వరమ్మ వెంటకయ్య, గోపగోని లక్ష్మణ్, ఎండి.బాబా షరీఫ్, తాడూరి పరమేష్, బొడిగె అరుణ బాలక్రిష్ణ, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, దండ హిమబిందు అరుణ్‌కుమార్, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు వివిధ పార్టీల నాయకులు, రాజన్న అభిమానులు తదితరులులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్

**మోతె,18జనవరి,ప్రభాతవార్త:**


తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ వర్థంతి కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంతోపాటు మామిళ్లగూడెం, విభలాపురం, నాగయ్యగూడెం, అన్నారు గూడెం, రాంపురంతండా తదితర గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒరుగంటి ప్రభాకర్, జిల్లా నాయకులు కోడే వాసు, మండల అధ్యక్షుడు దోసపాటి రాములు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు యుగ పురుషుడని, ఎన్టీఆర్ పేరు అనేది తెలుగు ప్రజల ఆత్మగౌరవమన్నారు. రూ.2లకే కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కువంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానిన నలుదిశలా వ్యాపింపజేసిన ఎన్టీఆర్ చూపిన మార్గంలో పయనించి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్య



క్రమంలో కోడే కళ్యాణ్‌బాబు, కోడే గంగభవాని, కోడే నరేందర్‌రావు,గుండు నాగేశ్వర్‌రావు, సాతులూరి గురవయ్య, కొండలు, మండల పార్టీ కార్యదర్శి నాగిరెడ్డి వెంకట్‌రెడ్డి,గుడిపూడి వెంకటరమణ, మంల పార్టీ ఉపాధ్యక్షుడు దోసపాటి నాగయ్య,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గురజాల వెంకన్న, రాములు, ముత్తయ్య, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 18 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో టిడిపి వ్యవస్థాపక అధ్య క్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకల సందర్భంగా గురువారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ మాట్లాడుతూ పేదల గుండెల్లో గూడు కట్టుకున్న మహానేత ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా ప్రస్తుతించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార ్య క్రమంలో టిడిపి నాయకులు శ్రీపతి రాంరెడ్డి, ముత్యాల విజయ్‌కుమార్, కొలను వేణుగోపాల్‌రెడ్డి, నర్రి నర్సింహా, పగిళ్ల రవీందర్, సామ రాంరెడ్డి, వలిగొండ మాధవ్, దుబ్బాక స్వామి, మంగ నర్సింహా, నల్లబోతు రాజారాం, కొర్ర రాము, పగిళ్ల నర్సింహా, గోపరాజు భిక్షం, నల్లబోతు నర్సింహా, అందె బజారు తదితరులున్నారు.

# సహకార సంఘ పెట్రోల్ బంకును తిరిగి ప్రారంభించాలి

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 18 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతుల సభ్యత్వ రుసుముని రూ.3 వేల నుంచి రూ.311కి తగ్గించాలని, మూత పడిన పెట్రోల్ బంకును తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సంఘం కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. రైతుల నుంచి సభ్యత్వ రుసుము కింద వసూళు చేసిన రూ.5 వేలను తిరిగి రైతులకు ఇవ్వాలన్నారు. గత 4 ఏళ్ల నుంచి వచ్చిన ఆదాయ వ్యయాలను బహిరంగపర్చాలని డిమాండ్ చేశారు.



# ఆలయంలో చోరీ

**బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ఎస్ఐ యుగేందర్ తెలిపారు. తాళాలు పగలగొట్టి సుమారు రెండు తులాల బంగారు ఆభరణాలతో పాటు హుండీలోని నగదు దొంగిలించినట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోసం అభిమాని పాదయాత్ర

**బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త**



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా బూర నర్సయ్యగౌడ్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని అన్నంటప్ల గ్రామానికి చెందిన కసగోని వంశీగౌడ్ శభరీలోని శివం నుంచి అయ్యప్ప సన్నిది వరకు ఇరుముడితో పాటు బూర నర్సయ్యగౌడ్ ఫోటోతో సమా పాదయాత్ర నిర్వహించి అయ్యప్పను వేడుకున్నట్లు తెలిపారు. ఆదివారం రోజు వంశీగౌడ్ ఇరుముడి కార్యక్రమంలో నర్సయ్యగౌడ్ పాల్గొన్నారు.

# రైలు పట్టాలపై గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త**



బీబీనగర్-ఘట్కేసార్ రైల్వే స్టేషన్ల మధ్య గల రైలు పట్టాలపై గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్య మైనట్లు రైల్వే పోలీస్ సత్యనారాయణ తెలిపారు. గురువారం తెల్లవారు జామున బీబీనగర్- ఘట్కేసార్ రైల్వే స్టేషన్ల మధ్య గల 245/30-32 వద్ద మెయిన్ లైన్ రైలు పట్టాలపై సుమారు 20 నుంచి 25 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని మహిళ రైలు పై నుంచి పడి మరణించినట్లు సంఘటన స్థలాన్ని బట్టి తెలుస్తుందని తెలిపారు. శవంపసై పింక్ కలర్ లెగిన్, యాష్ కలర్ టాప్ కలదు. రెండు కమ్మలు కలవు. వృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# మహిళ అదృశ్యం

**బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త**



బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ యుగేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన గుర్రం లక్ష్మారెడ్డి చిన్న కుమార్తె గుర్రం మేఘనారెడ్డి బుధవారం సాయంత్రం తనకు బేకరీకి వెళ్లి తిరిగి ఇప్పటి వరకు ఇంటికి రాలేదని తెలిపారు. సమీప బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదని తెలిపారు. మేఘనారెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ యుగేందర్ తెలిపారు.

# నిజాయితీని చాటుకున్న విద్యార్థులను అభినందించిన ఎస్ఐ రాఘవేందర్

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 18 ప్రభాతవార్త**




సంసా్థన్‌నారాయణపురం బస్టాండ్ వద్ద ఓ వ్యక్తి బస్సు ఎక్కుతుండగా రూ.40 వేలు కింద పడిపోయింది. నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బంగారు రాకేష్, పగిళ్ల పవన్‌లకు దొరికాయి. వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐ రాఘవేందర్‌కు అప్పగించారు. వెంటనే సిపి కెమరాల పుటేజ్‌లను పరిశీలించిన ఎస్ఐ రాఘవేందర్ కొత్తగూడెంకు చెందిన ముత్యాలుగా గుర్తించి అతడిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకుని తిరిగి డబ్బును అప్పగించారు. ఈ సందర్భంగా నిజాయితీగా దొరికిన డబ్బును అప్పగించడం పట్ల ఎస్ఐ విద్యార్థులను అభినందించారు. శాలువాలతో సత్కరించారు.

## బిఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులుగా కత్తుల కాన్షీరామ్

కట్టంగూర్, జనవరి 18,ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా బిఎస్‌పి ఉపాధ్యక్షులుగా మండలంలోని కలిమెరకు చెందిన బిఎస్‌పి సీనియర్ నాయకులు కత్తుల కాన్షీరామ్‌ను నియమిస్తూ బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు ఉత్తర్వులు జారీ చేశారు. బిఎస్‌పి బలోపేతానికి కృషి చేయాల్సిందిగా ఆ నియామకపత్రంలో రాజా రావు కోరారు. ఈ సందర్భంగా బిఎస్‌పి ఉపాధ్యక్షులుగా నియమితులైన కత్తుల కాన్షీరామ్ మాట్లాడుతూ జిల్లాలో బిఎస్‌పిని బలోపేతం చేస్తానని, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా, నిస్వార్థంగా పనిచేస్తూ బూత్‌స్థాయి నుంచి పార్టీని అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. ఈసందర్భంగా తన నియామకానికి కృషి చేసిన జాతీయ,రాష్ట్ర,జిల్లా ఇన్‌చార్జిలకు, జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కత్తుల కాన్షీరామ్‌ను పలువురు అభినందించారు.

## కార్యకర్తను పరామర్శించిన దైద రవీందర్

కట్టంగూర్,జనవరి 18,ప్రభాతవార్త



మండలంలోని ఎరసానిగూడెంనకు చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త బండారు మల్లయ్య అనారోగ్యానికి గురికావడంతో గురువారం రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. ఈసందర్భంగా మల్లయ్య ఆరోగ్యపరిస్థితిని గురించి అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి చెరుకు సైదులు,గ్రామశాఖ అధ్యక్షులు యాపాల రాఘవరెడ్డి,యాపాల వెంకట్‌రెడ్డి, ఆకిటి వీరాంజనేయులు,చెరుకు నర్సింహా,రాజశేఖర్, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి మోటార్ స్టార్టర్ అందజేసిన ఫీల్డ్ అసిస్టెంట్

మునుగోడు జనవరి 18 ప్రభాతవార్త



మునుగోడు మండలపరిదిలోని చీకటిమామిడి గ్రామం శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయప్రాంగణంలో రెండురోజుల క్రితం మంచినీటి కోసం బోర్ వేసిన విషయం తెలిసిందే. అయితే మోటార్ స్టార్టర్ దాతల సహకారం కోసం ఎదురు చూస్తున్న సమయంలో గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గండు లక్ష్మయ్యగౌడ్‌ముందుకు వచ్చి రూ.50వేలతో మోటార్ స్టార్టర్‌ను రామాలయానికి అందజేశారు. గురువారం ఆలయ అర్చకులు, గ్రామపెద్దల సమక్షంలో మోటార్ స్టార్టర్ బిగించారు. ఇందుకు సహకరించిన లక్ష్మయ్యను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కె.శ్రీనివాసాచారి, సర్పంచ్ తాటికొండ సంతోష సైదులు, ఉపసర్పంచ్ ఎరుకొండ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పాలకూరి యాదయ్య, పెద్దలు మారగోని అంజయ్య, అనంత బుక్కరాములు, జీడిమడ్ల ధర్మయ్య, మేకల ఇంద్రారెడ్డి, ఏరుకొండ రాములు, అంజయ్య, యాదయ్య, నరేష్, సైదులు భయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలండర్ ఆవిష్కరణ

నడిగూడెం జనవరి 18 ప్రభాతవార్త



నూతన సంవత్సర పిఆర్‌టియు క్యాలండర్‌ను గురువారం సంఘం మండల శాఖ అధ్యక్షులు కాంపెల్లి గోపిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి బాణోతు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై పిఆర్‌టియు నిరంతరం పోరాడుతుందని నాయకులు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కామినేని శ్రీనివాసరావు, బ్రహ్మానందం, నాయకులు శైలజ, వెంకటేశ్వర్లు, శ్రీకళ, చైతన్య, సరళాదేవి, శ్రీనివాసరావు.మిరాజుద్దీన్, వెంకటేశ్వర్లు, అహల్యదేవి, వెంకన్న, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి జిల్లా ఉపాధ్యక్షునిగా కన్నెకంటి నియామకం

రామన్నపేట, జనవరి 18,ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడిగా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన సింగిల్విండో డైరెక్టర్, మాజీ ఎంపిటిసి కన్నెకంటి వెంకటేశ్వారాచారిని నియమించారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు పివీ శ్యామ్ సుందర్‌రావు అనుమతితో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం చేతుల మీదుగా నియామక పత్రాన్ని గురువారం స్థానిక గెస్ట్‌హౌస్‌లో అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైళ్ళ నరసింహ, కోకన్వీనర్ మదూరి ప్రభాకర్ రావు,ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము యాదయ్య, సీనియర్ నాయకులు కట్కూరి బిక్షపతి, సిందం లింగయ్య,కునూరు సుధాకర్, కడగంచి జంగయ్య,గొరిగే బీరప్ప,కానుగంటి అంజయ్య,ఏలూరి రవి, యాదాసు లక్ష్మణ్,చిన్నపాక స్వామి, అంజయ్య, శుభకోటి శశి, కృష్ణమాచారి, తదితరులు పాల్గొన్నారు.

## మద్యంషాపులు నడపవద్దంటూ ర్యాలీ

– నిర్మూలన కమిటీగా ఏర్పడ్డ మహిళలు

మునుగోడు జనవరి 18 ప్రభాతవార్త

మద్యం దుకాణాలు నడపవద్దంటూ మండలపరిధిలోని కొరటికల్ గ్రామస్థులు గురువారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మద్యం నిర్మూలన కోసం మహిళలు కమీటిగా ఏర్పడ్డారు. గ్రామాలలో మద్యం దుకాణాల వలన యువత మద్యానికి బానిసలై అర్ధాతరంగా మరణించి తల్లిదండ్రులను అనాధలుగా మారుస్తున్నారని గతవారం ఎమ్మెల్యే పర్యటనలో ఒక వృద్ధురాలు తమగోడును వినిపించింది. వెంటనే స్పందించి గ్రామంలో మద్యం దుకాణాలు లేకుండా ప్రతి ఒక్కరు ఏకతాటిపై రావాలని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి గ్రామస్థులను కోరారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సిహెచ్.వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీమనపల్లి సైదులు, దండు లింగస్వామి,నక్కవెంకన్న, జాల వెంకటేశ్వర్లు, బాతరాజు సత్తయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

నకిరేకల్,జనవరి 18,ప్రభాతవార్త



నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ యందు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 28వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు టిటిడిపి నాయకులు. అనంతరం చీమలగడ్డయందు నిరుపేద వృద్దులకు, చిన్నపిల్లలకు 10లీటర్ల పాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య మాట్లాడుతూ నందమూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఆభివృద్ధికొరకు పాటుపడాలన్నారు.తెలుగుదేశంపార్టీ బడుగు, బలహీనవర్గాల పార్టీని,పేదలకు రాజకీయ విలువలు తెలిసేలాగా నాయకులను తయారు చేసిందన్నారు. ఈకార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కమిటీ అధికార ప్రతినిధి నక్కరాంబనేష్ ముదిరాజు, రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షుడు దొమ్మాటి సైదులు,పట్టణ పార్టీ అధ్యక్షుడు పసుపులేటి క్రిష్ణారెడ్డి,ఉపాధ్యక్షుడు గాదగోని ఏడుకొండలుగౌడ్, రావిరాల నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ సమక్షంలో బోడ సునీల్ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ




సామాజిక ఉద్యమకారుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నలగొండ జిల్లా ఇంచార్జీ బోడ సునీల్ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈరోజు హైద్రాబాద్ ఆఅ కాలనీలో గల మందకృష్ణ మాదిగ నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సామాజిక పరివర్తకుడు, మహాజన నేత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ కేక్ కట్ చేయించగా, ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యమ నిర్మాణంలో క్రియాశీలకంగా శ్రమిస్తూ జాతి కోసం, సమాజ బాగు కోసం పనిచేశాడని గుర్తుచేస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంగా ఉద్యమ విస్తరణ కోసం శ్రమించాలని ఆకాంక్షించారు. తనను ఆశీర్వదించినందుకు మందకృష్ణ మాదిగకు ఈసందర్భంగా బోడ సునీల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్‌మాదిగ, హైదరాబాద్ జిల్లా నాయకులు డప్పు మల్లికార్జున్‌మాదిగ, అజయ్ మాదిగ,ముల్కపురి రాంబాబుగౌడ్ ఆదిత్య మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్‌ను అందిచడమే సెస్ సంస్థ లక్ష్యం

– సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే సెస్ సంస్థ లక్ష్యమని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అన్నారు. మండలంలోని పోతుగల్ గ్రామంలో రైతులకు లోవోల్టేజీ సమస్యను తీర్చడానికి దాదాపు 15లక్షల రూపాయల వ్యయంతో రెండు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను జడ్పిటిసి గుండం నర్సయ్య, గ్రామ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూజు లైన్ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే మరమ్మత్తులు చేపట్టి పరిష్కరిస్తామని అన్నారు. మండలంలో లోవోల్టేజీ సమస్య లేకుండా రైతులకు, సెస్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యమని తెలిపారు. వినియోగదారులు సకాలంలో ఉన్న విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థకు తోడ్పడాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## మైనారిటీ స్కూల్, కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

- ప్రిన్సిపాల్ ఐ.భాగ్యలక్ష్మి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పరిధిలోని మైనారిటీ స్కూల్, కళాశాలకు సంబంధించిన 2024-25 సంవత్సరానికి గాను అడ్మిషన్లు జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ ఐ.భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మైనారిటీ పాఠశాలలో ఐదవ తరగతి, కళాశాలలో సిఈసి, ఎంఈసి గ్రూపులలో అడ్మిషన్లకు అర్హులైన వారి నుంచి ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 7331170848 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## నాణ్యమైన విద్యుత్‌ను అందిచడమే సెస్ సంస్థ లక్ష్యం

- సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త.



రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే సెస్ సంస్థ లక్ష్యమని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అన్నారు. మండలంలోని పోతుగల్ గ్రామంలో రైతులకు లోవోల్టేజీ సమస్యను తీర్చడానికి దాదాపు 15లక్షల రూపాయల వ్యయంతో రెండు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను జడ్పిటిసి గుండం నర్సయ్య, గ్రామ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూజు లైన్ సమస్యలను తమ దృష్టికి తీసుకు రావాలని, వెంటనే మరమ్మత్తులు చేపట్టి పరిష్కరిస్తామని అన్నారు. మండలంలో లోవోల్టేజీ సమస్య లేకుండా రైతులకు, సెస్ వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యమని తెలిపారు. వినియోగదారులు సకాలంలో ఉన్న విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థకు తోడ్పడాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## పత్రికా రంగంలో వార్తకు ప్రత్యేక స్థానం

- గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పత్రికా రంగంలో వార్త దినపత్రికకు ప్రత్యేక స్థానం ఉందని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ అన్నారు. గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో గురువారం వార్త దినపత్రిక 2024 క్యాలెండర్‌ను సిఐలు సూరం వేణుగోపాల్, అఫ్జలోద్దీన్, ఎస్ఐలు చంద్రశేఖర్, ఫారుక్‌ల చేతుల మీదుగా యైటింక్లయిన్‌కాలనీ వార్త పట్టణ విలేఖరి జల్లి శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. వార్త పత్రిక ఎప్పటికప్పుడు వినూత్న రీతిలో వార్త కథనాలు వ్రాసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.




రైల్వే కార్మిక సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ జనరల్ బాడీ సమావేశంలో సౌత్ సెంట్రల జనరల్ మెనేజర్ అరుణ్ కుమార్ జైన్‌తోపాటు ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ అనుబంధ రైల్వే సంఘాలైన ఎన్ఎఫ్ఐఆర్, ఎస్ సిఆర్ఇఎస్ సంఘాల జనరల సెక్రటరీ మర్రి రాఘవయ్య పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వే ప్రయాణాలు సురక్షి తంగా జరుగుతున్నాయని అంటే రైల్వే కార్మికుల పాత్ర ప్రాముఖ్య మైనదని అన్నారు. ప్రతి కార్మికుడు అంకిత భావంతోనే పని చేస్తున్నాడని, అలాంటి నిబద్ధతతో పని చేస్తున్న కార్మికుల సమస్యల పట్ల కార్మిక సంఘాల నాయకులు ఎనలేని కృషి చేస్తున్నారని, కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘటితంగా పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవు తాయని, సంఘాల నాయకులు కార్మికుల సంరక్షణ, కార్మికుల శ్రేయస్సు, కార్మికుల అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని, రాబోయే రోజుల్లో కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని, పెండింగ్‌లో ఉన్న రైల్వే కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తామని అన్నారు. సమావేశంలో ప్రముఖ నాయకులతోపాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారకరామారావు వర్ధంతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు 26వ వర్ధంతిని జిల్లా కేంద్రంలో నందమూరి అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పు రాజు, పెద్దపల్లి జిల్లా టిడిపి మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్ప టెంపుల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సినీ రంగంలో తన నటన ఎంతో మంది ప్రేక్షకుల ఆదారాభిమానాలను చురగొనడమే కాకుండా తెలుగుదేశం పార్టీని స్థాపించి, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో ఆయనను ఎప్పుడూ చిరస్థాయిలో నిలిచేలా చేశాయని అన్నారు. కార్యక్రమంలో సారయ్య గౌడ్, ఎల్.రాజయ్య, గంట రాములు, సయ్యద్ మస్రత్, బొద్దుపల్లి శ్రీను, భూతగడ్డ సంపత్, దొడ్డుపల్లి జగదీష్, కల్యాణ్, బొద్దుపల్లి రమేష్, కొప్పుల మురళీరాజు, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

- బండి సంజయ్‌పై మండిపడ్డ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వస్త్ర పరిశ్రమపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆది తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్ తీసుకొచ్చి పరిశ్రమలు నెలకొల్పే విధంగా చేసి వస్త్ర పరిశ్రమలు అభివృద్ధి పరిచింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నిర్లక్ష్యంతో అనేక మంది నేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి నేత కార్మికుల ఆత్మహత్యలను గుర్తించి సిరిసిల్లకు ప్రత్యేకమైన ప్యాకేజీ అందించారని మాట్లాడారు. ఆత్మహత్య చేసుకున్న కార్మికులకు 1.50లక్షల ఎక్స్‌గ్రేషియా, 50 సంవత్సరాలకే నేతన్నకు పెన్షన్, 50శాతం పవర్ సబ్సిడీ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. సిరిసిల్లకు ప్రత్యేకమైన ప్యాకేజీ ద్వారా మహిళా గ్రూపులకు 5లక్షల వడ్డీ లేని రుణాలు, రాజీవ్ విద్యా మిషన్ (ఆర్‌వీఎం) ద్వారా వస్త్రాన్ని తయారు చేసే ఆర్డర్‌ను సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు. తెలంగాణలోనే మొట్టమొదటి టెక్స్‌టైల్ పార్క్‌ను తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. మరో నాలుగు మాసాల్లో పదవీ కోల్పోతున్న ఎంపీ బండి సంజయ్ కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా వస్త్ర పరిశ్రమకు సహకారం చేయ్యలేదని ధ్వజమెత్తారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా బండి సంజయ్ లేఖ ఉందని అన్నారు. సిరిసిల్ల నేతన్నల కోసం 13వేల అంత్యోదయ కార్డులను అందజేయడమే కాకుండా రాజీవ్ విద్యా మిషన్ ద్వారా పాలిస్టర్ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం చెల్లించని బిల్లులను కూడా చెల్లించేందుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసమే బిజెపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 20వేల మంది కార్మికులున్న ఈ ప్రాంతం నుంచి వినోద్ కుమార్, బండి సంజయ్ కలిసి కాకతీయ టెక్స్‌టైల్‌ను వరంగల్‌కు తరలించింది మీరు కాదా అని ప్రశ్నించారు. జిఎస్‌టి పేరుతో నేతన్నలపై భారం మోపుతుంది బిజెపి ప్రభుత్వమే అని అన్నారు. ఎంపీగా రాష్ట్ర అధ్యక్షుడిగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న బండి సంజయ్ ఎందుకు జిఎస్‌టిని తొలగించేందుకు నిబద్ధతతో లేదని అన్నారు. 45 రోజులు కూడా గడవని ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. మీకు చాతనైతే వస్త్ర పరిశ్రమ మీద ఉన్న జిఎస్‌టిని వెంటనే ఎత్తివేయించాలని అన్నారు. కార్మికుడే ఓనర్ అయ్యే పథకాన్ని తీసుకు వస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కొంత మందికి మాత్రమే లబ్ది జరిగిందని, ప్రక్షాళన చేసే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉందని అన్నారు. ఎంపీగా మీ బాధ్యతగా మెగా టెక్స్‌టైల్ క్లస్టర్‌ను సిరిసిల్లకు తీసుకొస్తే దానికి కావాల్సిన మిగతావన్నీ రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు చిలుక రమేష్, కనికరపు రాకేష్, వస్తాదికృష్ణ గౌడ్, పులి రాంబాబు, వంగల శ్రీనివాస్, ముంజ ఉమేందర్, ముప్పిడి శ్రీధర్, చిలివేరి శ్రీనివాస్ గౌడ్, ఎర్ర శ్రావణ్, రెగ్గిన్ శ్రీనివాస్, జమున, సాయి తదితరులున్నారు.

## నేడు గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం వేములవాడ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ దుమ్ము అంజయ్య తెలిపారు. జాతీయ మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూపాయలు 20లక్షలతో నిర్మించిన భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.

# వామ్మో... కంపు

- పడకేసిన పారిశుద్ధ్యం - ముస్తాబాద్-పోతుగల్ రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తా చెత్తారం
- ఈగలు, దోమలు, పందుల స్వైర విహారం
- వాహనదారులు, వాకింగ్ వెళ్లే వారికి తలెత్తుతున్న ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు - వ్యాధులు ప్రబలే అవకాశం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ఆ రహదారి గుండా జనం వెళ్లేందుకు జంకుతున్నారు. అటుగా వెళ్లాల్సి వస్తే వామ్మో... కంపు అంటూ ముక్కు మూసుకొని పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆ ప్రాంతంలో పూర్తిగా పారిశుద్ధ్యం పడకేసింది. ముస్తాబాద్ మండలంలోని ముస్తాబాద్-పోతుగల్ వెళ్లే ప్రధాన రహదారి వద్ద ఈ పరిస్థితి దాపురించింది. చెత్తా చెదారం, కోళ్లు, మేకలు, గొర్రెల కలేబరాలు ఇక్కడ పడేయంతో అవి కుల్లి ఈ పరిస్థితి ఏర్పడుతుంది. పూర్తిగా అక్కడ దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో ఈగలు, దోమలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అయితే ఈ రహదారి గుండా నిత్యం వేలాది వాహనాలతో ప్రజలు రాకపోకలు కొనసాగిస్తారు. అంతేగాకుండా ఉదయాన్నే చాలా మంది వాకింగ్ సైతం చేస్తుంటారు. ఈ రహదారి గుండా వెళ్లే సమయంలో ఈ క్రమంలో ఆ ప్రాంతానికి చేరుకోగా పూర్తిగా దుర్గంధం వెదజల్లడంతో వాహనదారులు, వాకింగ్ వెళ్లే





వారు, కాలినడక వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఒకవైపు దుర్గంధం, మరోవైపు ఈగలు, దోమలు, పందుల స్వైర విహారంతో అక్కడికి వెళ్లే వారికి వ్యాధులు ప్రబలే అవకాశం కూడా ఉంది. ఈ పరిస్థితి చాలా రోజుల నుంచి ఇలానే ఉన్నప్పటికీ అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. కొన్ని నెలల నుంచి అక్కడ చెత్తా చెదారం పేరుకుపోయింది.

అంతేగాకుండా కోళ్లు, మేకలు, గొర్రెల జంతు కలేబరాలను తినేందుకు అక్కడ వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఈ క్రమంలో అటు వెళ్లే వాహనదారులు, కాలినడక వెళ్లే వారిపై అవి దాడికి దిగుతున్నాయి. దీంతో ఆ రహదారి గుండా వెళ్లాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్కడ చెత్తా చెదారాన్ని, జంతు కలేబరాలను తొలగించి, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వాహనదారులు, కాలినడకన వెళ్లే వారు, ప్రజలు కోరుతున్నారు.

## డిజిఎం సివిల్‌కు సివిల్ డిపార్ట్‌మెంట్ నూతన ఫిట్ కమిటీ పరిచయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా సివిల్ డిజిఎంకు ఎఐటియుసి సివిల్ డిపార్ట్‌మెంట్ నూతన ఫిట్ కమిటీని బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్ గురువారం పరిచయం చేశారు. డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా నాగుల శ్రీనివాస్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా కె.సదా శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బదావత్ శ్రీనివాస్, డెలిగేట్స్‌గా ఎం.మొగిలి, డి.ఓదెలును పరిచయం చేశారు. కార్యక్రమంలో అధికారులు రాజు, రాధాకృష్ణ, బ్రాంచి ఉపాధ్యక్షులు బి.అన్నారావు, బ్రాంచి సహాయ కార్యదర్శి బి.శ్యాంసన్, జిఎం ఆఫీస్ సెక్రటరీ సిహెచ్.మహేందర్, పండిట్ బాబు, వెంకటేష్, నాయకులు తదితరులున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



నట సార్వభౌమ, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతిని టిడిపి నాయకులు, ఆయన అభిమానుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖనిలోని టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడు కొండలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రామగుండంలోని తబితా పిల్లల ఆశ్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడు కొండలు, 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పి మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన ముఖ్య మంత్రిగా తెలుగు రాష్ట్ర ప్రజల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారని, తెలుగు ప్రజల గుండెల్లో ఆయన ఎప్పుడూ నిలిచి ఉంటారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సల్ల రవీందర్, ముదిగంటి దామోదర్ రెడ్డి, నరెడ్డి స్వరాజ్యం, బరిగెల కళావతి, చిట్యాల అశ్విని, మాటేటి లక్ష్మి, రామగిరి రాజేశ్వరి, కంది చంద్రయ్య, పెగడపల్లి రాజనర్సు, చిటికెల రాజలింగు, చెవ్వ మల్లయ్య, కొండి శ్రీనివాస్, సుందిళ్ల స్వామి, కొండి కృష్ణ, ఇంతియాజ్, ప్రసాద్, సంతోష్ తదితరులున్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే 22వ జీవోను గెజిట్ చేసి జీతాలు పెంచాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే 22వ జీవోను గెజిట్ చేసి జీతాలు పెంచాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 2 యైటింక్లయిన్‌కాలనీలో యూనియన్ ఆధ్వర్యంలో సెక్షన్ కార్యదర్శి రామగిరి మధునమ్మ, కాస్పేట రాజేశ్వరీ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం గురువారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 2021 సంవత్సరం జూన్ నెలలో ఐదు జీవోలను తీసినారని, కానీ బొగ్గు పరిశ్రమలో పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకుజీతాల పెంపుదల కోసం తెలంగాణ రాష్ట్రం వస్తే మాబతుకులు బాగుపడతాయని, జీతాలు పెరుగుతాయని అన్నారు కానీ పది సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా ఏ ఒక్క రోజూ కూడా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచిన పాపాన పోలేదని అన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఐదు



జీవోల్లో 22వ జీవోను గెజిట్ చేసి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలుపెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఈ.లింగయ్య, అక్కపాక రాయమల్లు, జి.కొమురమ్మ, సామిరాణి, రజిత, లింగయ్య, నాగరాజు తదితరులున్నారు.

## అత్యుత్తమ జిపిఎ సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలంలోని ఆవునూర్ జడ్పిహెచ్ఎస్‌లో విద్యనభ్యసించి, ఎస్ఎస్‌సిలో అత్యుత్తమ జిపిఎ సాధించిన గన్నె సంతోష్‌కు 3వేల రూపాయలు, క్రోల్ల దుర్గాభవానికి 1500 రూపాయలు, బోయిని వెన్నెలకు 1500 రూపాయల నగదు పురస్కారంతోపాటు మెమోంటో అందించి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జన పాల సాహితీ సాంస్కృతిక సంస్థ డాక్టర్ జనపాల శంకరయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సభాధ్యక్షులు హెడ్ మాస్టర్ మద్దికుంట లక్ష్మణ్, సర్పంచ్ బద్ది కల్యాణి భాను, ఎంపిటిసి సొల్ల లలిత క్రాంతిల చేతుల మీదుగా అత్యుత్తమ జిపిఎ సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. వారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి, మెమోంటోలను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద, పర్స రాములు, గణేష్, విశ్వనాథ్, సువర్ణ, కవిత, మనోహర్, ప్రభాకర్, ఉమ, సురేష్, సిబ్బంది అనురాధ, శేఖర్, శంకర్ తదితరులున్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని గాంధీ నగర్‌లోని టిఎన్‌టియుసి కార్యాలయంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతి సభను గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి పెద్దపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ టిడిపిని స్థాపించి, బడుగు, బలహీన వర్గాలకు ఎనలేని సేవ చేశారని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలుమూలలా చాటాడని, ఆయన చేసిన పథకాలే నేటిప్రభుత్వాలు పేర్లు మార్చుకొని ప్రజలకు కొనసాగిస్తున్నాయని అన్నారు. తెలుగు ప్రజలందరూ ఎన్టీఆర్‌ను చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని అన్నారు. అనంతరం గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. టిడిపి కార్యాలయంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కోటగిరి పావయ్య, సంగేపు రాజు, హనుమ రాజమల్లు, నగునూరి రాజయ్య, గుండబోయిన ఓదెలు, ఎండి.వాజీద్, కంది చంద్రయ్య, సుందిళ్ల స్వామి, విక్రమ్, పాత నర్సింగ్, నర్సయ్య, రాజేందర్, నారాయణ తదితరులున్నారు.



## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం దేవునిపల్లి గ్రామంలో కనుకుంట్ల శ్రీనివాస్ స్వరూప కుమారుడు కనుకుంట్ల రాజేష్ (18) గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందారు. మృతుడు కనుకుంట్ల రాజేష్ ఇంటికి వెళ్లి వారి చిత్ర పటానికి బిజెపి రాష్ట్ర నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ పూలమాలలు వేసి నివాళి అర్పించి, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. కార్యక్రమంలో నాయకులు అడిగొప్పుల మోహన్, దుర్శేట్టి అనుదీప్, పెండ్యాల కుమార్, గోత్రాల స్వామి, ఆరే గణేష్ గౌడ్, రవిశెట్టి కుమార్, రాచకొండ రాజమౌళి, దాడి శివమణి, సమీర్, గడ్డం విష్ణు, జి.లక్ష్మణ్ తదితరులున్నారు.

## వార్త నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*గుర్రంపోడ్, జనవరి 18, ప్రభాతవార్త:*



వార్త నూతన క్యాలెండర్‌ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక ప్రపంచంలో నిరంతరం ప్రజాక్షేత్రంలో ప్రజలు కొరకు శ్రమిస్తూ వార్తలను పొందుపరిచి తనదైన ప్రత్యేక శైలిని ఏర్పరచుకుంటున్న పత్రికా రంగంలోనే ఒకటి వార్తా దినపత్రిక ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలోను పత్రికలు నిరంతరం కృషి చేస్తున్నాయన్నారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని వాటికి స్వేచ్ఛ ముఖ్యమని పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు. ఈ వార్తా దినపత్రిక బృందంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, సుల్తాన్‌పురం సర్పంచి వాడపల్లి చంద్రమౌళి, వద్దిరెడ్డిగూడెం మేకల నాగిరెడ్డి, మండల నాయకులు శాఖాజీపురం వాసులు పొలగోని బుచ్చయ్య, అందుగుల వెంకటయ్య, అందుగుల చరణ్, అందుగుల రాము, పందుల శివ, తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు వీఎస్‌అర్ పాఠశాల విద్యార్థి

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 18:*



అండర్-14 కబడ్డీ పోటీల్లో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు హాలియాలోని వీఎస్‌అర్ పాఠశాల విద్యార్థి ఎండీ అఫ్‌షా ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివర్ల వెంకటయ్య గురువారం తెలిపారు. ఈనెల 16,17,18 తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో జనగాంలో నిర్వహించిన 67వ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో అండర్-14 విభాగంలో తమ పాఠశాల విద్యార్థి అఫ్‌షా చక్కటి ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు అయన తెలిపారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నట్లు అయన తెలిపారు. అండర్-14 విభాగంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైన ఎండీ అఫ్‌షాను పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో పాటు ఉపాధ్యాయులు , తోటి విద్యార్థులు అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, తమ పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయికి ఎంపికకావడంతో తనకెంతో అనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు శివర్ల వెంకటయ్య తెలిపారు.

## మహిళ కార్మికులకు శిక్షణ

*నడిగూడెం,జనవరి 18 ప్రభాతవార్త*




మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ,సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్య అన్నారు. వల్లాపురం గ్రామంలో లేబర్ ఆఫీస్,నేషనల్ అకాడమి ఆఫ్ కనస్ట్రక్షన్ ఏర్పాటు చేసిన తాపీ మేస్త్రి శిక్షణా శిభిరంలో గురువారం ఆమె మాట్లాడారు. మహిళలు సాధికారత సాధించే దిశగా అందుబాటులో ఉన్న పథకాలపై అవగాహన కల్పించారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో క రుణ సాగర్, రేవతి, తేజస్వనీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు

*పెన్‌పహాడ్,18జనవరి,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అనంతారం గ్రామంలో గురువారం నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జడ్పీటిసి మామిడి అనిత అంజయ్య పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు పెను సంచలనం అని, సినిమా,రాజకీయ రంగాలలో ఆయన పేరు చెరగని ముద్ర వేసుకుందన్నారు.కథానాయకుడిగానే కాకుండా ఎన్నో ఇతర పాత్రలను పోషించి చిత్ర సీమలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారని,అదేవిదంగా పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని స్థాపించి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకు వచ్చారని, ఇప్పుడున్న సంక్షేమ పథకాలకు ఆయనే ఆధ్యుడన్నారు.నేడు అన్ని పార్టీలు ఆయన పేరును, సంక్షేమ పథకాలను వాడుకుంటున్నాయన్నారు. ఆయన మనుషుల్లో దేవుడని,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు ఈ కార్యక్రమంలో మామిడి వెంకన్న,



మామిడి పాండు, మామిడి జానయ్య,ప్రభాకర్, మామిడి శ్రీను, అంజయ్య, కాంత చారి, మామిడి మైసయ్య, బుచ్చయ్య, చంద్రయ్య, శ్రీను,బందీసాబ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ లైన్మెన్లు, ఆర్టిజన్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

**జి. సాయిబాబా**

*నల్లగొండ అర్బన్, జనవరి 18, ప్రభాతవార్త:*




జూనియర్ లైన్మెన్లు, ఆర్టిజన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వేమూరి వెంకటేశ్వర్లు, జి. సాయిబాబా తెలిపారు. గురువారం పట్టణంలోని గొల్లగూడెంలోని కార్మిక సంక్షేమ భవన్ 1104 కార్యాలయంలో తెలంగాణ ఎలక్ట్రీసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశము ఎస్.వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వీస్‌లో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి వెంటనే ఇంక్రిమెంట్లు పెయిడ్ హాలిడేస్ వచ్చే విధంగా చొరవ చేస్తామన్నారు. ట్రాన్స్‌కోలో నూతనంగా జూనియర్ లైన్మెన్లుగా విధులు నిర్వహిస్తున్న 100 మంది యూనియన్‌లో చేరారు. అనంతరం రీజినల్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎనుకున్నారు. టిఎస్ ట్రాన్స్‌కో అధ్యక్షునిగా ఎండి షముల్లాబ్రేక్, కార్య దర్శిగా జి.నాగరాజు, సహాయ కార్య దర్శిగా డి.రమేష్, అధనపు కార్య దర్శిగా బి. రమేష్, కోశాధికారి ఏ.లావణ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో అధ్యక్షులు తులసిరామ్, ట్రాన్స్‌కో కార్యదర్శి ఎస్.బాలకృష్ణ, ట్రాన్స్‌కో వర్కింగ్ ప్రసిడెంట్ పి.నాగరాజు, ప్రాంతీయ అధ్యక్షుడు టి.జైపాల్‌రెడ్డి, ప్రాంతీయ కార్యనిర్వహక అధ్యక్షులు కె. సోమాచారి, ప్రాంతీయాదనపు కార్యదర్శి టి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

**-కాయితీ జితేందర్ రెడ్డి**

*చింతపల్లి ప్రభాతవార్త:*

గ్రామాల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వం ధ్యేయం అని, రేవంత్ రెడ్డి చేతిలోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని తీదేడు సర్పంచ్ కాయితీ జీతేందర్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం, తీదేడు గ్రామంలో 20 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను గురువారం కాయితీ జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు సందే లక్ష్మయ్య, చింతకుంట్ల మమత రాకేష్, సోనాగంటి కృష్ణామాచారి, కలగొని రాజశేఖర్,



శివర్ల అంజయ్య, ఈడమోని శ్రీనివాస్, శివర్ల శంకర్, దాసరి మారయ్య, బెక్కం శ్రీను, దాసరి ముత్తయ్య, శ్రీరాములు, శంకర్, మీనా రావు, ఉడుత లింగయ్య, దాసరి శ్రీశైలం, గునమోని వెంకటేష్ రెడ్డి, చంద్రయ్య, తిరుమని విష్ణు, భీమయ్య, యాదయ్య, శంకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తికి మద్దతు ధర కల్పించాలి

*నడిగూడెం జనవరి 18 ప్రభాతవార్త*



పత్తికి మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. వేణుగోపాలపురం గ్రామంలో గురువారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్వింటా పత్తికి 11వేల 500వరకు ప్రభుత్వం చెల్లించాలని కోరారు. మండలంలో ఎన్నో గ్రామాల్లో వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి సాగుచేసినందున మద్దతు ధర కల్పించాలని కోరారు. ప్రభుత్వమే నేరుగ రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రేక తిరుపయ్య, వెంకన్న, లక్ష్మయ్య, సంపత్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ , డైరీ ఆవిష్కరణ

*పెన్‌పహాడ్,18జనవరి,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పిఆర్‌టియు టిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ , డైరీని మండల విద్యాధికారి నకిరేకంటి రవి , మండల నోడల్ అధికారి ధరావత్ వస్రం గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు సంద్యాల వినోద్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్యల మీద దృష్టి పెట్టి బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని,పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషట్ అధ్యక్షులు నల్ల శ్రీనివాసులు, అల్లాడి సత్యనారాయణ ,అసనబాద చంద్రశేఖర్, మామిడి వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపాద ఉపేందర్,సంద సైదిరెడ్డి, గుణగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎండి జమాల్ షరీఫ్,పత్తిపాక వెంకటేశ్వర్లు, దార నాగయ్య, మహబూబ్ అలీ, కృష్ణప్రసాద్, బొమ్మిడి కృష్ణయ్య, శ్రీకాంత్, బార్గవ్, రమేష్, విజయ్, నగేష్, సునీతదేవి, ధనలక్ష్మి, విజయ , కరుణశ్రీ, రఫియాబేగం, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మద్యం బాటిళ్ల పట్టివేత: ఇరువురిపై కేసు నమోదు

## -గోవా నుండి మద్యం తరలించిన నిందితులు

మిర్యాలగూడ క్రైం,జనవరి 18 ప్రభాతవార్త

అక్రమ సంపాదన కోసం గోవా నుండి తక్కువ ధరకు మద్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా నిల్వ చేసినట్లు సమాచారం తెలుసుకున్న మిర్యాలగూడ ఎక్సైజ్ పోలీసులు తమ సిబ్బందితో దాడి చేసి 45 ఫుల్‌బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుల వివరాలు జిల్లా అసిస్టెంట్ సూపరింటెండెంట్ చాణిక్యతో కలిసి వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ సమీపంలోని రవీంద్రనగర్‌కు చెందిన సోదరులు పున్నా శివ, పున్నా రాకేష్‌లు గోవా నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసిన వివిధ రకాల బ్రాండ్ల మద్యాన్ని కారులో తరలించకవచ్చి ఇంట్లో భద్రపరిచి అమ్ముకాలు కొనసాగిస్తున్నట్లు పక్కా సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్ పోలీసులు సిబ్బందితో దాడి చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో నిందితుని



శివను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించగా, మరో నిందితుడు రాకేష్ పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అయన తెలిపారు. అయన వెంట ఎక్సైజ్ ఎస్ఐలు డి.రామకృష్ణ, ఎస్‌కె ఫర్వీన్, వై.లావణ్య, సిబ్బంది లతీఫ్, కరుణాకర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభువారం, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.




# మిర్యాలగూడ పులిమేడు స్వాముల అధ్వర్యంలో..పేదలకు చీరల పంపిణీ

మిర్యాలగూడ, జనవరి 18 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం అయ్యప్పస్వామి దేవాలయంలోని పులిమేడు అశ్రమ గురుస్వామి దేశిడి శేఖర్‌రెడ్డి బృందం అధ్వర్యంలో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని పలు దేవాలయాల వద్ద పేదలకు చీరలు పంపిణీ చేశారు. సామాజికవేత్త, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సహకారంతో బిఎల్ఆర్ బ్రదర్స్ పేరిట పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. దానిలో భాగంగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేసేందుకు త్రివేండ్రంలోని అనంతపద్మనాభస్వామి మధురైలోని మీనాక్షి అలయం, అరుణాచలం, తిరుపతిలోని దేవస్థానాల వద్ద పేదలకు చీరలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పులిమేడు అశ్రమం గురుస్వాములు గోదాల జానకిరాంరెడ్డి, దేశిడి కిషోర్‌రెడ్డి, అనంతసాయి, యాదిరెడ్డి, తాళ్ల వెంకటరెడ్డి, చిట్ల శ్రీనివాస్, రాజా, రంగారావు, అంజనేయులు, దేవేందర్‌రెడ్డి, నరేష్, రాము, నవీన్, దినేష్, శ్రీనివాస్‌రావు, దప్పు శ్రీనివాస్, కొండల్, నరేందర్, నూకల సతీష్‌రెడ్డి, నాగిరెడ్డి, కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వారి ఖ్యాతిని విశ్వమంతా చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీ రామారావు - మేరావత్ మునినాయక్

తిరుమలగిరి సాగర్, జనవరి 18, ప్రభాతవార్త:



తెలుగు వారి ఖ్యాతిని విశ్వమంతా చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ఎన్టీ రామారావు అని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకునితండాలో నందమూరి తారక రామారావు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ ఎన్టీ రామారావు 28వ వర్ధంతి వేడుకల సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మునినాయక్ మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే నవరసాలకు అలంకారమని, నటసింహ ఎన్టీఆర్ నిబద్ధతకు నిదర్శనమన్నారు. తెలుగు నేల జవసత్వ ప్రతీక ఒకే ఒక జీవితం, రెండు తిరుగులేని చరిత్రలు కృషి, పట్టుదల, క్రమ శిక్షణ అనే అయుధాలతో అద్వితీయ విజయానికి ప్రతీక ఎన్టీఆర్ అని అయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నందమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు సపావత్ రంగా చౌహాన్, నరసింహ, సేవా, రమేష్, నవీన్, పాండు, రంగప్రభ, రంగసాయి, దస్రు, లింగయ్య, మోతీలాల్, నాగ, శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

# బాధితుడికి పరామర్శ

త్రిపురారం,18జనవరి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని రాజీవ్ కాలనీకి చెందిన నర్సింహా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. బాధితుడిని గురువారం త్రిపురారం కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు చికిత్స పొందుతున్న హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించి ,బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అయన వెంట హరి ప్రసాద్,తదితరులు ఉన్నారు.

# మందకృష్ణ మాదిగ సమక్షంలో బోడ సునిల్ మాదిగ జన్మదిన వేడుకలు

శాలిగౌరారం 18 ప్రభాతవార్త



సామాజిక ఉద్యమకారుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నల్గొండ జిల్లా ఇన్‌చార్జి బోడ సునిల్ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకోని గురువారం హైదరాబాద్‌లోని డిడి కాలనీలో గల మందకృష్ణ మాదిగ నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మందకృష్ణ మాదిగ కేక్ కట్ చేయించగా వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నిర్మాణంలో క్రియాశీలకంగా శ్రమిస్తూ జాతి కోసం సమాజ బాగు కోసం పనిచేశాడని గుర్తు చేస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంగా ఉద్యమ విస్తరణ కోసం శ్రమించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, హైదరాబాద్ జిల్లా నాయకులు డప్పు మల్లికార్జున్ మాదిగ, అజయ్ మాదిగ, ముల్కపురి రాంబాబుగౌడ్, ఆదిత్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలి

కొండమల్లేపల్లి 18 ప్రభాతవార్త



నేడు శుక్రవారం అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణంలోని స్వరాజ్ మైదానంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 206 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి అన్ని ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కరిస్టులు, సామాజిక కార్యకర్తలు, అన్ని సామాజిక వర్గాల ప్రజలందరూ పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా తరలివెళ్లాలని సామాజిక కార్యకర్త దళిత రత్న అవార్డు గ్రహీత యేకుల సురేష్ అన్నారు. దేశంలో సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమైన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశంలోని ప్రజలందరి కోసం ఎంతగానో శ్రమించి దేశంలోని అన్ని వర్గాల ప్రజలందరి కోసం రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కులు కల్పించాడని ఇలాంటి సమన్యాయమూర్తిని ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకున్నాయని అన్నారు. ఇలాంటి మహోన్నత వ్యక్తిని స్ఫూర్తిగా తీసుకోని ప్రజలందరూ ఒకరినొకరు గౌరవించుకుంటూ సమాజ అభివృద్ధికై సామాజిక న్యాయానికై పాటు పడాలని పిలుపునిచ్చారు. ప్రపంచానికి ఆదర్శంగా నిలిచినటువంటి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అతి ఎత్తైన విగ్రహంతో అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపంగా నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు.

# ప్రజాపాలన దరఖాస్తులు అన్‌లైన్‌లో పూర్తి

మిర్యాలగూడ, జనవరి 18 ప్రభాతవార్త

ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను అన్‌లైన్‌లో పూర్తి చేసినట్లు మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్య తెలిపారు. గురువారం అయన విలేకర్లతో మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 93,740 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని 30,885,మిర్యాలగూడ మండలంలో23,378.వేములపల్లి-9455,మాడ్గులపల్లి-6,915, దామరచర్ల-16,822, అడవిదేవులపల్లి-6,285 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మొత్తం దరఖాస్తులను అన్‌లైన్‌లో పూర్తి చేసినట్లు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృశ్య ఓటరు జాబితా సవరణ చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 20,21 తేదీల్లో అయా పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటరు తమ ఓటును సరి చేసుకోవాలని సూచించారు. ఓటర్లు బాధ్యతగా తమ ఓటును సరి చూసుకోవాలన్నారు. పట్టుభద్రుల ఓటరు నమోదు కోసం ఇప్పటి వరకు మిర్యాలగూడ డివిజన్‌లో 10 మండలాల్లో 2,517 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ఇందులో అడవిదేవులపల్లిలో 76,మాడ్గులపల్లి-134, వేములపల్లి-139, త్రిపురారం-191, తిరుమలగిరి(సాగర్)-198, దామరచర్ల-213, నిడమనూర్-213,పెద్దవూరు-255, అనుముల-273, మిర్యాలగూడలో 845 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. గతంలో ఓటుహక్కు కలిగిన వారు కూడా తిరిగి నమోదు చేసుకోవాలన్నారు.



# పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటాలి..

## గ్రూప్ రాజకీయాలు చేస్తే కఠిన చర్యలు.. ఓడితల ప్రణవ్



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ కష్టపడి పనిచేసే నేతలకు, కార్యకర్తలకు ఎప్పుడు తగిన గుర్తింపు ఉంటుందని, రేపు జరగబోయే పార్టీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, గ్రూప్ రాజకీయాలు విడనాడలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్‌బాబు అన్నారు. గురువారం జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో జరిగిన ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రణవ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్‌బాబు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, కలిసికట్టుగా మనమందరం సీనియర్ నాయకులు, కార్యకర్తలతో ముందుకు సాగాలని, కాంగ్రెస్ పార్టీలోని కొత్తవారిని తీసుకుని, శక్తివంతమైన నాయకులను తయారుచేయాలని ప్రణవ్‌బాబు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి శ్రీకారం చుట్టిందని, ముందుగా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రణవ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు పనిచేసిన వారికే.. రెడ్ కార్పెట్ వేయడం జరిగిందని, పైరవీలకు తావు ఉండదని ప్రణవ్‌బాబు స్పష్టం చేసారు. పార్టీ కోసం పనిచేసేవారికి పదువులు వస్తాయని, రాష్ట్ర పిసిసి నాయకత్వం ఒక సర్వే చేస్తుందని, ఆ సర్వేలో మనందరి పనితనం గుర్తిస్తారని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో అభ్యర్థి గెలుపునకు కష్టపడ్డ వారిని గుర్తించాలని, నామినేటెడ్ పదవులు కల్పించాలని పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు విజ్ఞప్తి చేసారు. దానికి స్పందించిన నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్‌బాబు మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, మనకు పోటీగా బిజెపి పార్టీ ఉంటుందని, ఇప్పటికే ఆ పార్టీ వాళ్లు ఆయోధ్యరాముని అక్షితలు అంటూ ప్రచారం మొదలుపెట్టారని ప్రణవ్‌బాబు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో పనిచేసే ప్ర తి కా ర్యకర్తకు తగిన న్యాయం జరుగుతుందని, గతంలో నియో జకవం ్గంలో ఉన్న ప్రతి గ్రామంలో బూతు స్థాయి కమిటీ నుండి నియో జకవర్గ స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లూరి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరుకాల వీరేశలింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, రాచపల్లి రమేష్, పింగిలి రాకేష్, పర్శురాము, పర్లపల్లి నాగరాజులతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేదరులు రాజకీయంగా బలోపేతం కావాలి..

## క్యాలెండర్ ఆవిష్కరణలో మాజీ మంత్రి ఈటల

జమ్మికుంట, (హుజురాబాద్ ఆర్సీ) ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మేదరి(మహేంద్ర) కులస్తులు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, మరింత కలిసికట్టుగా ఉండి రాజకీయాలలో రాణించాలని అప్పుడే ఆ సామాజిక వర్గం బలోపేతం అవుతుందని రాష్ట్ర మాజీ మంత్రి, బిజెపి నేత ఈటల రాజేందర్ అన్నారు. గురువారం ఇల్లందకుంట మండలంలోని లక్ష్మాజిపల్లి గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మేదరి కులస్తులు 2024 ఆ సంఘం క్యాలెండర్‌ను ఈటల రాజేందర్, జమ్మికుంట జెడ్పిటిసి శ్రీరాం శ్యాంల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ గ్రామాలలో అన్ని సామాజిక వర్గాలు రాజకీయంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, మేదరి కులస్తులు ఇంక ఆ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. వారి పిల్లలకు విద్యారంగంలో సముచిత స్థానం కల్పించవల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రతి యేటా మేదరి కులస ంఘం పేరిట క్యాలెండర్‌ను ముద్రించి, ఆవిష్కరించండాన్ని ఈటల కొనియాడారు. ఈ కార్యక్రమం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మదిరె రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్లారెడ్డి, మండల పరిషత్ వైస్ ఎంపిపి ఎర్రబెల్లి సంపత్‌రావు, సీతరామచంద్రస్వామి ఆలయ మాజీ చైర్మన్ కంకణాల సురేందర్‌రెడ్డిలతో పాటు పలువురు బిజెపి నేతలు, కార్యకర్తలు, మేదారి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కి వినతి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కోరారు. ఈ మేరకు గ్రామానికి చెందిన వివిధ సమస్యలపై నిధులు మంజూరు కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ విభాగం ఉపాధ్యక్షురాలు షేర్ల పద్మ, కోను తిరుపతి, కాసర్ల రాజు, కాసర్ల రాజేష్, కట్ట రవి, కోటి నారాయణ, వడ్ల రాజు, గడికొప్పుల మల్లయ్య, జంగిలి కనకయ్య, కిష్టయ్య, సురేష్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం బియ్యం అందజేసిన ఎంపిపి

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఇల్లందకుంట మండలంలోని బూజునూరు గ్రామంలో ఇటీవల మృతిచెందిన మృతుల కుటుంబ సభ్యులకు ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు ఈశ్వరయ్య దశ దినకర్మ కోసం మృతుని కుటుంబ సభ్యులకు రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సీతమ్మ మల్లయ్య లకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ భూషవేన మల్లయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ ఎగ్గేటి జగన్, బూర్గుల ఐలయ్య, మచ్చర్ల చంద్రయ్య, కిరణ్, రేణిగుంట పూర్ణ, శ్యామ్ సుందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు మల్యాలలో భూ సేకరణ.... ఆక్షేపణలపై విచారణ

మల్యాల, ప్రభాత వార్త:

జాతీయ రహదారి నాలుగు లైన్ల నిర్మాణం కోసం మల్యాల మండలంలో భూ సేకరణలో ఆక్షేపణలపై ఈనెల 18న మల్యాలలోని రైతు వేదికలో అధికారులతో విచారణ నిర్వహించడం జరుగుతుందని మల్యాల తహశీల్దార్ మునీందర్ తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల కోసం మండలంలోని రాజారం, పోతారం, నూకపల్లి, ముత్యంపేట గ్రామాల వారు తమ సమస్యలను ఈ సదస్సులో పరిష్కరించుకునేందుకు అవకాశం ఉందన్నారు. భూ నిర్వాసితులు తమ భూములకు సంబంధించిన డాక్యుమెంట్లను ఒరిజినల్ తో పాటు జిరాక్స్ ప్రతులతో సంబంధిత భూ యజమాని లేదా వారి న్యాయవాది ద్వారా కూడా హాజరు కావచ్చునని, ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జనవరి 22న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికార సెలవు ప్రకటించాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఈ నెల 22న అయోధ్యలోని రామమందిరం ప్రారంభోత్సవం జరుగుతున్న సందర్భంగా ఆ రోజుల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికార సెలవు దినంగా ప్రకటించాలని ఎలిగేడు మండల ఆర్యవైశ్య ప్రధాన తాటిపల్లి సతీష్‌బాబు అన్నారు. గురువారం ఆయన ఎలిగేడులో మాట్లాడుతూ హిందువుల ముఖ్య ప్రదేశమైనా అయోధ్య అయోధ్యలో శ్రీరాముని గుడి ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో కుటుంబ సభ్యులతో పండుగ వాతవారణంలో వేడుకలు జరుపుకోవాలని అందుకుగాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని ఆయన కోరారు.

# పిఆర్‌టియూ-టిఎస్ ఎలిగేడు మండల శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

ఎలిగేడు,ప్రభాతవార్త :



పిఆర్‌టియూ-టిఎస్ తెలంగాణ క్యాలెండర్‌ను గురువారం పిఆర్‌టియూ మండల అధ్యక్షుడు బొల్లం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొల్లం ప్రవీణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు సంఘం ముందుండి పోరాడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రసాద్,అసోసియేట్ అధ్యక్షుడు జడల సత్యనారాయణ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు దేవేందర్‌రావు,ఉపాధ్యాయులు గంగారెడ్డి,లావణ్య,జ్ఞానేశ్వర్‌లు పాల్గొన్నారు.

# డిఏలను వెంటనే విడుదల చేయాలి

## – డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్‌రెడ్డి



ఎలిగేడు,ప్రభాతవార్త :

పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల సుల్తాన్‌పూర్‌లో 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రమోషన్లు బదిలీలను చేపట్టాలని,317 జిఓ బాధితులు అందరికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర పి.వెంకటేశ్వర్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోహన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.నరేంద్రచారి,డిటిఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు,రాములు,ఉపాధ్యాయులు సంధ్య,బా కృష్ణ,వేణు,క ుమారస్వామి,తిరుపతి,పద్మ,బాలకృష్ణ,స్రవంతి,తదితరులు పాల్గొన్నారు.

# 21న జరిగే టిజెఎస్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 18 ప్రభాతవార్త**

తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో 21న జరిగేపార్టీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి గొంగరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో జరిగిన తెలంగాణ జనసమితి యువజన విభాగం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు దిశ నిర్ధేశం చేయడంతోపాటు తెలంగాణరాష్ట్ర అభివృద్ధికైనిర్వహిస్తున్న టిజెఎస్ సదస్సును జయప్రదం చేయాలన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రంలోఉన్న బిజెపి ప్రభుత్వంరాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంలు రెండు విఫలమయ్యాయన్నారు. రెండు ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజాఅభివృద్ధి మరిచారన్నారు. తెలంగాణ కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తెలంగాణ ఉద్యోగులను సొంత రాష్ట్రానికి తీసుకురావడంతోపాటు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటివి అమలు చేయాలని డిమాండ్ చేశారు. 21న జరిగే పార్టీ సదస్సుకు నియోజకవర్గంలోని మేధావులు, యువతతోపాటు జనసమితి, తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిజెఎస్ యువజన సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.భిక్షంనాయక్, నాయకులు కాటబోయిన గోపి, సురేష్, మహేష్, గోపాల్, నరేష్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ధార్మిక సమ్మేళనంను జయప్రదం చేయాలి

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 18 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని రామకృష్ణ వివేకానంద భావప్రచార పరిషత్ 5వవార్షిక మహోత్సవ సమావేశాలలో పాల్గొని విజయవంతం చేయాలని రామకృష్ణ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు గజ్జి ప్రభాకర్, దేవులపల్లి సుబ్రహ్మణ్యశర్మలు అన్నారు. గురువారం రామకృష్ణ సేవాసమితిలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జనవరి 20నుంచి మూడు రోజులపాటు జరిగే పలు కార్యక్రమాలలో భాగంగా 20న టౌన్‌హాల్‌లో ఉదయం విద్యార్థుల సదస్సు, సాయంత్రం యువ జన సదస్సు కార్యక్రమం ఉంటుందన్నారు. 22న ఆదివారం ఉదయం ఉపాధ్యాయ సదస్సు, సాయంత్రం తల్లిదండ్రుల సదస్సు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ వేదాంతగోష్ఠి, భృహత్‌భక్త కార్యక్రమాలలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఒరుగంటి



నాగేశ్వరరావు, కామిశెట్టి నందయ్య, చిట్టెంశెట్టి అనిల్‌కుమార్, నంద్యాల ఉపేందర్‌రెడ్డి, సుందర రాఘవరావు, చందా ప్రసాద్, దేవరం శ్రీధర్‌రెడ్డి, శివయ్య, వంకాయల రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డా నర్సయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు

**- సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్**

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 18 ప్రభాతవార్త**

అమరజీవి, కామ్రేడ్ దొడ్డా నర్సయ్య ఉద్యమస్ఫూర్తితో ప్రజాపోరాటాలు చేస్తూ సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్ అన్నారు. హుజూర్‌నగర్ మండలంలోని అమరవరంలో శుక్రవారం చిలుకూరులో జరిగే దొడ్డా నర్సయ్య 25వ వర్ధంతి కార్యక్రమ కరపత్రాలను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో సాయుధ పోరాటయోధునిగా, నాటి ఎమ్మెల్యేగా, హుజూర్‌నగర్ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన మచ్చలేని కమ్యూనిస్ట్ నేత దొడ్డా నర్సయ్య అన్నారు. ఎంతోమంది పేదలకు భూములను పంచిన నాయకుడిగా, పాత తాలుకాలో నర్సయ్యగారికి పేరుందన్నారు. వర్ధంతి సభకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితోపాటు కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతోపాటు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తదితరనేతలు హాజరవుతారని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ కందుల వెంకటేశ్వర్లు, సైది

రెడ్డి, గుంజ ఉపేందర్, లక్ష్మయ్య, కట్టా రాంరెడ్డి, కృష్ణయ్య, సుందరయ్య, తమ్మిశెట్టి వీరస్వామి, తురక లక్ష్మయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ శంతన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ దాడులు

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 18 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాలు, తండాల్లో ఎక్సైజ్, ఎస్‌టిఎఫ్, డిటిఎఫ్ సిబ్బంది సంయుక్తంగా దాడులుచేసి కలెక్మట్‌తండాలో రూపావత్ బజ్యా, బెట్టెతండాలో ధీరావత్ పార్వతి, మంగాపురంకు చెందిన ధరావత్ సుజాత, రేగులగడ్డతండాకు చెందిన బాణోతు పకీరా, బోణోతు మమతలను అరెస్ట్‌చేసి 15లీటర్ల నాటుసారాతోపాటు 10 కేజీల బెల్లం స్వాధీనం చేసుకొని 300 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. దాడుల్లోఎక్సైజ్, ఎస్‌టిఎఫ్, డిటిఎఫ్, ఎస్ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, వెంకన్న, దివ్య, సిబ్బంది రవి, నాగరాజు, నాగమణి, ధనుంజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**దేవరకొండ,18జనవరి,ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , మాజి ముఖ్యమంత్రి , తెలుగుజాతి ఆరాధ్య దేవుడు విఖ్యాత నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను గురువారం దేవరకొండ పట్టణంలో టిడిపి దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి , ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వస్కుల కృష్ణయ్య మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపచేసిన నేత అని , రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతి గడించారని,ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహానేత ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అదేవిదంగా ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యకర్తలు ఎప్పుడు ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిద మండలాల అధ్యక్షులు కోతి అమరేందర్‌రెడ్డి, గార్లపాటి శ్రీను, బ్రహ్మాచారి, పిఏపల్లి మండల ప్రధాన కార్యదర్శి సీత రాములు యాదవ్, నీల సుమన్, గాజుల మురళి, గార్లపాటి కృష్ణ, దొడ్డి శ్రీను, సత్యం , తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

# ఎన్‌టిఆర్ ఆశయసాధన కోసం కృషి చేయాలి

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 18 ప్రభాతవార్త**



నందమూరి తారకరామారావు యుగపురుషుడని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలుగుదేశంపార్టీ నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. గురువారం ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండవ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాతనే రాజకీయాల లో, పాలనలో మార్పులు వచ్చాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చట్టసభలలోకి తీసుకెళ్లిన నాయకులు ఎన్‌టిఆర్ అన్నారు. ఎన్‌టిఆర్ ఆశయ స్ఫూర్తి కోసం ప్రతి తెలుగుదేశం కార్యకర్త పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మగాని వెంకటేశ్వర్లు,మీసాల సైదులు, శీతల రోషపతి, తమ్మిశెట్టి రాములు, ఆళ్ల భాగ్యమ్మ, కేసరి నాగయ్య, గుండు వెంకటేశ్వర్లుగౌడ్, కస్తాల కనకరత్నం, తురక గోపి, అంజయ్యగౌడ్,రాంబాబు, చంద్రునాయక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 18 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాల,కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎండి.రహనా గురువారం తెలిపారు. మైనార్టీ గురుకుల పాఠశాల లో 5వ తరగతిలో పూర్తిగా, 6, 7, 8 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంఈసి, సిఈసి గ్రూప్‌లలో ప్రవేశాల కోసం జనవరి 18నుంచి ఫిబ్రవరి 6వరకు ఆన్‌లైన్‌లో గానీ, స్వయంగా వచ్చికానీ దరఖాస్తు చేయవచ్చున్నారు. అడ్మిషన్ కొరకు ఆధార్‌కార్డుతోపాటు బోనఫైడ్,



ఇతర సర్టిఫికెట్‌లతో మైనార్టీ పాఠశాలలో సంప్రదించాలన్నారు. 5వ తరగతిలో మొత్తం80 సీట్లుఉండగా మైనారిటీలకు 60సీట్లు, నాన్ మైనార్టీలకు 20సీట్లు నిబంధనల ప్రకారం కేటాయించడం జరిగిందన్నారు. ఇంటర్ ప్రవేశాలలో మొత్తం 80 సీట్లలో మైనార్టీలకు 60సీట్లు, నాన్ మైనార్టీలకు 20సీట్లు ఉన్నాయన్నారు. ఇతర వివరాల కోసం ఫోన్‌నెంబర్‌లు 7995057973, 8919740088, 7799385112లకు కాల్‌చేసి ఇతర వివరాలు పొందవచ్చున్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలకు నాంది పలికింది ఎన్‌టీఆర్

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**
ప్రజా సంక్షేమ పథకాలకు నాంది పలికింది నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ రేగు బాల నరసయ్య కొనియాడారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలాంకరణ చేసి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేసి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడడానికి పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పేదల పక్షాన నిలబడి పోరాటం చేసి అనగారిన వర్గాలు దళిత బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చి తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నదులు వ్యాప్తి చేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మా రెడ్డి, కార్యదర్శి సామ కృష్ణారెడ్డి, గోవర్ధన్, మేడబోయిన దశరథ, భువనగిరి పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి, తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్, కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, గుండాల మండల పార్టీ అధ్యక్షుడు పోలాస వెంకన్న, కార్యదర్శి కొర్నే బాబురావు, ఎడపల్లి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య రామయ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం అందుకున్న గూడూరు

**వలిగొండ ప్రభాతవార్త:**



జనవరి 22వ తేదీన అయోధ్య రామ మందిరంలో శ్రీ రామయ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ గూడూరు నారాయణ రెడ్డి రావాలని ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ జీ, నారాయణ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం నుండి ఆహ్వానం అందుకుని ఆ రామయ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనే 65 మంది ప్రముఖులలో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి తనకు అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. జనవరి 22వ తేదీన అందరూ ఈ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన విధంగా దేశ వ్యాప్తంగా ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించి పండుగ చేసుకోవాలని కోరారు. అయోధ్య రామాలయ నిర్మాణానికి గూడూరు నారాయణ రెడ్డి భారీ విరాళం అందించిన విషయం తెలిసిందే.

## కుర్మ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం కుర్మసంఘం అధ్యక్షుడు కొడె మహేందర్ అధ్యక్షతన శంఢియ సదానంలో వివిధ గ్రామాల అధ్యక్షులు, గౌరె కాపరి సంఘం మండల అధ్యక్షుల సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 20వ తేదీన నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికోబడి, ప్రభుత్వ విఫ్‌గా ఎంపికైన బీర్ల అయిలయ్యను సన్మానించాలని నిర్ణయించుకున్నారు. అనంతరం కుర్మ సంఘ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరి కొక్కెల కొండ దేవేందర్, పట్టణ అధ్యక్షుడు కర్రె లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు ఎడపల్లి పర్వతి, కుర్మ సంఘ అధ్యక్షుడు జిట్ట సాగర్, తోటకూరి యాదయ్య, దొడ్డి రవి, మహేందర్, బొట్టు స్వామి, మచ్చు సత్తయ్య, బైర శ్రీరాములు, సిద్దులు, గౌరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీసీకు ఎమ్మెల్సీ ఇవ్వడం పట్ల హర్షం

**మోత్కూర్ ప్రభాతవార్త:**
బీసీ సామాజిక వర్గానికి చెందిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తన చిన్నతనం నుంచే మహేష్ కుమార్ ఉద్యమాల లక్షణాలు అలవార్చుకొని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులుగా యూత్ కాంగ్రెస్ పార్టీలో వివిధ పదువులు చేపట్టి కాంగ్రెస్ వర్కింగ్ హోదాలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి తన వంతు కృషి చేసినందున ఆ పార్టీ అధిష్ఠానం మహేష్ కుమార్‌కు రెండు ఎమ్మెల్సీ స్థానాలలో బీసీ సామాజిక చెందిన ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చినందుకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి పక్షాన అభినందనలు తెలిపారు.

# సోషల్ ఎకనామిక్ సర్వే

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



బస్వాపూర్ డాం నిర్మాణంలో భాగంగా ముంపుకు గురవుతున్న తుర్కపల్లి మండలం రుస్తాపూర్ రెవెన్యూ పరిధిలోని చొక్లా తండా, కోకియా తండా గ్రామాల్లో గురువారం ప్రభుత్వ అధికారులు సోషల్ ఎకనామిక్ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య సరిత రామోజీ నాయక్ మాట్లాడుతూ.. గత వారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య సూచన మేరకు సర్వే నిర్వహించాలని అధికారులు వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజారాం నాయక్, ఈజీ మహమ్మద్ కుర్షిత్ మోయినుద్దీన్, ఈఈ అభిషేక్ సాయి, ఏఈ రాజా రంజిత్, కుమార్, తహసిల్దార్ దేశా నాయక్, ఆర్ఐ జహంగీర్ సర్వేర్, తదితరులు పాల్గొన్నారు.

## వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విఫ్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో వార్త తెలుగు జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వార్తాపత్రిక పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ రాములు, ధరావత్ మంగియా నాయక్, ధరావత్ బన్సీ, కావలి రమేష్, గోసుల రాములు, దన్సీరామ్ యాదగిరి, జర్నలిస్టులు పెండెం రవి, గడిపే ఇంద్రయ్య పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## గ్రంధాలయాన్ని సందర్శించిన యువకవి బైరపాక

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



మండలంలోని రాఘవాపురం గ్రామంలో రాఘవ భారతి గ్రంధాలాయాన్ని యువకవి, రచయిత బైరపాక స్వామి గురువారం సందర్శించి మాట్లాడారు. విద్య, విజ్ఞానం వికసిస్తే గ్రామాలల్లో అభివృద్ధి విరాజిల్లుతుందన్నారు. గ్రంధాలయాలు మానవ వికాసానికి, సామాజిక బాధ్యతలకు తోడ్పడుతాయని తెలిపారు. గ్రంధాలయాలు ప్రతి ఊరిలో ఉంటే గ్రామాలు పట్టుకొమ్మలు అవుతాయని చెప్పారు. గ్రామాల్లో ఉన్న గ్రంధాలయాలను విద్యార్థులు, యువకులు వినియోగించుకుంటే భవిష్యత్తులో సమాజంలో మంచి మేధావులుగా రాణిస్తారని తెలిపారు. వీరి వెంట రాఘవ భారతి గ్రంధాలయ మాజీ చైర్మన్ కొంపెల్లి వెంకట్, రాఘవపురం ఉప సర్పంచ్ కాటము నరేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు, స్థానిక ఉపాధ్యాయులు కప్పల రవి, సుడిగాల వెంకన్న, లైబ్రేరియన్ కాటంరాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడుపు పెంపు

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు దరఖాస్తు గడువును ఈనెల 20 వరకు పొడిగించినట్లు అడ్డగూడూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.రూప గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, దరఖాసుతన చేసుకున్న వారికి ఫిబ్రవరి 11న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారన్నారు. పూర్తి వివరాలకు 180042545678 టోల్ ఫ్రీ నెంబర్‌కు సంప్రదించాలని ఆమె కోరారు.

## పౌర సన్మానమును విజయవంతం చేయాలి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**
ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే పౌర సన్మానమును విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకన్న కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 20న రాయగిరిలోని బసవలింగ గార్డెన్లక జరిగే పౌర సన్మాన కార్యక్రమాన్ని జిల్లాలోని కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల కురుమ సంఘం అధ్యక్షులు తుప్పతి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బండి ఐలయ్య పెద్ద కురుమ, మరాఠి సోమయ్య సారీ కురుమ, ఆసర్ల వీరస్వామి గ్రామశాఖ అధ్యక్షులు మరాఠి కుమార్, మరాఠి మల్లయ్య, నాగులపల్లి దేవగిరి, కంచి బుచ్చయ్య, ఆసర్ల బీరమల్లు, తుప్పతి బీరప్ప, జట్ట గణేష్, అబ్బతీ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో పిఆర్‌టియు క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

*నేరేడుచర్లటౌన్ జనవరి 18 ప్రభాతవార్త*

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పిఆర్‌టియు నూతన సంవత్సర కా ్యలెండర్, డైరీని మండలశాఖ ఆధ ్వర్యంలో మండలశాఖ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సత్యనారాయణరెడ్డి, ఎం.బాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధులు అవిష్కరించారు. ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి రమావత్ దీప్లానాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నాయని సుధాకర్, ఉపాధ్యక్షులు కట్టా శ్రీనివాసరెడ్డి,మిర్యాలగూడ డివిజన్ మాజీ అధ్యక్షులు మామిల శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు చింతమల్ల వెంకన్న, డి.శ్రీనివాస్, బి.నాగయ్య, పి.రవి, కట్ట మాధవి, పి.పద్మావతి, బి.విజయ, కళ్యాణి, సరస్వతి, జి.కవిత, అనిత, కల్పన, వై.గంగయ్య,



ఎడవెల్లి సత ్యనారాయణరెడ్డి, కె.వీరారెడ్డి, ఆర్.శ్రీనివాస్, కొండయ్య, వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

*చింతలపాలెం జనవరి 18 ప్రభాతవార్త*



అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని మండల రైతు జెఏసి అధ్యక్షుడు మోర్తాల నాగిరెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని అంబే ద ్కర్ చౌరస్తా వద్ద 1946 డిసెంబర్ 1న చింతలపాలెం గ్రామస్థులపై రజాకార్లు చేసిన దాడిలో వీరమరణం పొందిన వీరమహిళలు పేరుపొంగు బూచమ్మ, పేరుపంగు తిరపతమ్మ, అలుగులు వీరమ్మలు వీరమరణం పొందారు. అందుకు వారిని స్మరించుకుంటూ అమరవీరుల కుటుంబసభ్యులకు గౌరవ సన్మాన కార్యక్రమం ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్ర మరువకూడదని, ప్రస్తుత సమాజానికి, యువతకు తెలిసేలా ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అమరవీరుల స్థూపం ఎక్కడో కాకుండా, గ్రామంలోని చౌరస్తా వద్ద ఏర్పాటు చేసేవిధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోడేటి మహత్యం, కందుల సుందరమల్లేశ్వర్‌రెడ్డి, షేక్ దస్తగిరి కోఆప్షన్ సభ్యులు, మోర్తాల వెంకటరెడ్డి, షేక్ పంతులు, జాన్వియ,జంగాల పుల్లయ్య, భూలక్ష్మి, కొండలు, కోటయ్య, భూషణం శ్రీను, జగదీష్, గురుసా ్వమి, శ్రీరాములు, సైదులు, ప్రశాంత్, మల్లు మహేష్, వీరస్వామి, వెంకటనర్స య్య, రామనర్స య్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*చింతలపాలెం జనవరి 18 ప్రభాతవార్త*

మండల ప్రజాపరిషత్ కార్యాలయం చింతలపాలెంలో నేడు మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11 గం.లకు ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో జగదీష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమాశానికి మండలస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర ్పంచులు, ఎంపిటిసిలు సకాలంలోహాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు ఘననివాళులు

*కట్టంగూర్, జనవరి 18 ప్రభాతవార్త*

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్థంతిని మండలంలోని చెర్వుఅన్నారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశంపార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి పండ్లు,బ్రెడ్డు పంపిణీ చేశారు. అనంతరం గద్దపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదలపాలిట దేవుడు ఎన్టీ ఆర్ అని, ఎన్టీఆర్ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు.బడుగు,బ లహీనవర్గాలకు రాజకీయాల్లో ఎంతో ప్రాధానత్యను కల్పించారని ఎన్టీఆర్ సేవలను గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశంపార్టీ నాయకులు దేండె సైదులు,ఉప్పుల మల్లయ్య,దెండే బీరప్ప,గాజుల బిక్షం,బర్ల రామస్వామి, సురేష్. శంకర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ ఆశయాలను అమలు చేయాలి

*మేళ్లచెరువు జనవరి 18 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం జరిగిన నందమూరి తారక రామారావు వర ్ధంతిసభలో ముఖ్య నాయకులు బొగ్గవరపు వీరభద్రరావు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ పవిత్ర ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో త్రిపురనేని కల్యాణచక్రవర్తి, భావన వెంకటనారాయణరావు, వైకుంఠపు శంకర్, సాముల కోటిరెడ్డి, గజ్జెల వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణ, గోపి, హరికృష్ణ, సైదయ ్య, స్వామితోపాలు అబిమానులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలోయువకుడి మృతి

*మేళ్లచెరువు జనవరి 18 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం సంపత్ శివ (29) వివాహం కాని యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని మృతుని అన్న గోపి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దరా ్యప్తు చేస్తున్నామని ఎస్ఐ సురేష్‌యాదవ్ తెలిపారు. మృతుడిని హుజూర్‌నగర్ ప్రభుత్వ వైద్యశాలకు పోస్ట్‌మార్టం నిమిత్త ్ం తరలించామని ఎస్ఐ చెప్పారు.

## పిఆర్‌టియు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపిపి

*మేళ్లచెరువు జనవరి 18 ప్రభాతవార్త*



స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో గురువారం పిఆర్‌టియు 2024 క్యాలెండర్‌ను ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సే న్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పొనగండ్ల నారపురెడ్డి, నరసింహరెడ్డి, భాస ్కరరెడ్డి, హమీదా, శాంతి, జకీర్‌ఖాన్, మధు, సైదిరెడ్డి, మోహన్‌రెడ్డి, అధిక సంఖ్యలో ఉపాధా ్యయులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి జనవరి 18 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు.ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమఅర్చకులు శాస్రోక్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచా , లక్ష్మినర్సింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## దోమల నివారణ చర్యలు చేపట్టాలి

*నేరేడుచర్లటౌన్ జనవరి 18 ప్రభాతవార్త*



నేరేడుచర్ల ముని ్సపాల్టీపరిధిలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్ మున్సిపాల్టీ అధికారులను, పాలక వర్గాన్ని కోరారు. మున్సిపాల్టీ పరిధిలో దోమలు అధికంగా ఉన్నందున ము న్సిపల్ పాలకవర్గం నివా రణచ ర్యలు తీసుకోవడం లేదని, ప్రజల సమస్యలు పట్టిం చుకోకుండా ఇంటిపను ్నలు మాత్రం క్రమం తప్పకుండా వసూలు చేస్తున్నారని విమర్శించారు. చాలా వార్డుల్లో డ్రైనేజీ సమస్యలు, మురుగునీటి నిల్వలుఉండి చెత్తనిల్వలు క్రమం తప్పకుండా తీయక ఇబ్బంది పడుతున్న సోషల ్ మీడియాలో పలువురు బాధితులు ఆరోపిస్తున్నా పటి ్టంచుకోవడం లేదని, అధికారులు జోక్యం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## వైభవంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు జనవరి 18 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం స ందర ్భంగా పల ్లకీసేవ ఉత్స వం, హారతులు, అభిషేకములు, విశేష అర్చనలు, శ్రీదత్తాత్రే యసహస్రనామ అర్చనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బహుమతుల ప్రదానోత్సవం

*మేళ్లచెరువు జనవరి 18 ప్రభాతవార్త*

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం బహుమతుల ప్రదానోత్స వ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఇటీవల నిర్వహించిన కథల పోటీలలో అధిక మార్కులు పొందిన విజేతలు మాడుగుల మహాలక్ష్మి, చినపంగు శిరీష, సారంగి మేఘన, చినపంగు శృతి, భూక్య గణేష్‌లకు ఉత్తమ స్థానం పొందిన సందర్భంగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాలలో పొనగండ్ల నారపురెడ్డి, జానకిరామ్, హేమలత, హమీదా, వెంకటేశ్వర్లు, ఖాన్, నర్సి ంహారావు, శాంతి,మధుసూదన్‌రెడ్డి, గురుస్వామి, శ్రీనివాస్, శివకుమార్, రమేష్, పద్మతోపాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

*మేళ్లచెరువు జనవరి 18 ప్రభాతవార్త*



స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం కందిబండ గ్రామానికి చెందిన డబల్ బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభలో సిపిఎం మండల కార్యదర్శి, సిఐటియు జిల్లా నాయకులు వట్టెపు సైదులు మాట్లాడుతూ కందిబండ గ్రామంలో డబల్ బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారులకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తహసిల్దార్ జ్యోతికు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాలో లబ్దిదారులు,బాధితులు పాల్గొన్నారు.

## మైనార్టీ బాలికల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ అర్బన్, జనవరి 18, ప్రభాతవార్త:

నల్లగొండ పట్టణంలో గల మైనార్టీ బాలికల పాఠశాల, కళాశాలల్లో 2024 25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 18 నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ షాహిన్ షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో మైనార్టీ విద్యార్థినులకు 60సీట్లు, నాన్‌మైనార్టీ విద్యార్థినులకు 20సీట్లు 6,7,8 తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. కళాశాలలో ఎంపిసి, బైపిసి గ్రూపులలో ప్రతి గ్రూపులో 40సీట్లు ఉన్నట్లు తెలిపారు. ఇందులో 30 సీట్లు మైనార్టీ విద్యార్థులకు పదిసీటనకుల నాన్ మైనార్టీ విద్యార్థులకు మెరిట్ ఆధారంగా కేటాయించనున్నట్లు తెలిపారు. పరిసర మండలాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు నేరుగా పాఠశాల,కళాశాలల్లో గాని 9492506594,8639425503 మొబైల్ నెంబర్లను ఎఉపదించాలని కోరారు.

## తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసమే టిడిపిని స్థాపించిన ఎన్‌టిఆర్



చిట్యాల రూరల్, జనవరి 18, ప్రభాతవార్త:

కోట్లాది మంది తెలుగు ప్రజల ఆరాధ్య వ్యక్తి అయిన ఎన్టీ రామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసమే తెలుగుదేశం పార్టీని స్థాపించారని టిడిపి గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేశం గౌడ్, ప్రధానకార్యదర్శి సిమ లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో టిడిపి గ్రామశాఖ ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీరామారావు 18వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్టీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం కూడు, గూడు, గుడ్డ అనే మూడే మూడు విధానాలతో ముందుకు సాగరన్నారు. తాము ఎన్టీఆర్ స్ఫూర్తిగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆకలితో అలమటిస్తున్న ఎందరో పేదలకు రూపాయికే కిలో బియ్యంతో ఇచ్చి ఆదుకున్నారన్నారు. అందుకే ప్రజలు ఆయన్ను గుండెల్లో పెట్టుకున్నారని వెల్లడించారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఎన్టీఆర్, పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేసితెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. ఈకార్యక్రమంలో రాచకొండ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిఏలను వెంటనే విడుదల చేయాలి

**- డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్‌రెడ్డి**



ఎలిగేడు,ప్రభాతవార్త :

పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల సుల్తాన్‌పూర్‌లో 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రమోషన్లు బదిలీలను చేపట్టాలని, 317 జిఒ బాధితులు అందరికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర పి.వెంకటేశ్వర్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోహన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.నరేంద్రచారి,డిటిఎప్ నాయకులు వెంకటేశ్వర్లు,రాములు,ఉపాధ్యాయులు సంధ్య,బా కృష్ణవేణు,కసమారస్వామి,తిరుపతి,పద్మ,బాలకృష్ణ,స్రవంతి,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల అటెండర్ చెరుకు భీమరాజు మృతి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేటలోని గురుకుల పాఠశాలలో అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రాజాపేటకు చెందిన చెరుకు భీమరాజు అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. బుధవారం సాయంత్రం రాజాపేటలో అంత్య క్రియలు జరిగాయి. దహన సంస్కారాల నిమిత్తం ప్రిన్సిపాల్ చార్యులు సాంఘిక సంక్షేమ శాఖ నుండి మంజూరు అయిన రూ.20వేలను కుటుంబానికి అందజేశారు.

## గురుకుల ప్రవేశ పరీక్షల దరఖాస్తు గడువు పెంపు

రాజాపేట ప్రభాతవార్త:

ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించబడే ఉమ్మడి ప్రవేశ పరీక్ష వి-టిజిసిఈటీ-2024కు దరఖాస్తు చేసుకొనడానికి గడువు ఈనెల 20వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని రాజాపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చార్యులు గురువారం తెలిపారు. ఈ పరీక్ష ఫిబ్రవరి 11న నిర్వహించడం జరుగుతుందని, సాంఘీక సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించబడే ప్రవేశ పరీక్ష సిఒఈసీటీ 2024కు దరఖాస్తు చేసుకోవడానికి కూడా గడువు ఈనెల 20వ తేదీ వరకు పొడిగించడం జరిగిందన్నారు. ఈ పరీక్ష మొదటి స్క్రీనింగ్ టెస్ట్ ఫిబ్రవరి 4వ తేదీన నిర్వహించబడునని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.నర్సింహాచారి ఒక ప్రకటనలో తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఎంప్లాయిస్ యూనియన్

రాజాపేట ప్రభాతవార్త:

హైదరాబాదులో ఐఎన్టియుసి-327 ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్ అండ్ బీ, సినీ ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గురువారం ఐఎన్‌టియుపి-327 భోనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ మహేష్ కలిసి శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి-327 స్టేట్ ప్రెసిడెంట్, సురేష్, విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

## లాయిడ్ గ్యాలరీ ఏసి షోరూం ప్రారంభం

నల్లగొండ అర్బన్, జనవరి 18, ప్రభాతవార్త:



నల్లగొండ పట్టణంలో గడియారం సెంటర్‌లోని మదీనా మసీదు కాంప్లెక్స్ లో ప్రముఖ లాయిడ్ గ్యాలరీ కంపెనీ లాయిడ్ షోరూంను లాయిడ్ గ్యాలరీ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ అల్లాడి శ్రీకాంత్ బాబు పాల్గొని ప్రారంభించారు. అనంతరం కస్టమర్లకు లాయిడ్ గ్యాలరీ గురించి ప్రత్యేకతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక రీతిలో సేల్స్ అవుతున్న కంపెనీగా వర్ణించారు. నల్లగొండ పట్టణ ప్రజలు లాయిడ్ గ్యాలరీని సందర్శించి ఏసి రిఫ్రిజిరేటర్, టివి కంపాటముల్ ఏసి తదితర సామాగ్రిని సందర్శించి కొనుగోలు చేయాలని అతి తక్కువ ధరలకే కస్టమర్లకు చేరువయ్యే అవకాశాన్ని ఇవ్వామని ఇందులో ఫైనాన్స్ సౌకర్యం కూడా ఉందని తెలిపారు. అనంతరం ప్రారంభానికి విచ్చేసిన అతిథులను బాబా ఫహీముద్దీన్ వారినిశాలువా బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో లాయిడ్ గ్యాలరీ నిర్వాహకులు సిస్టమ్స్ బాబా ఫహీముద్దీన్, బ్రాంచ్ మేనేజర్ బ్యాంగి సుదీన్ద్ర, కంపెనీ సేల్స్ మేనేజర్ అనిల్‌కుమార్, మౌలానా నిజాముద్దీన్ సహబ్, నల్లగొండ హజ్ కమిటి సెక్రటరీ అఫ్జల్ ఉద్దీన్, నలంద పార్మసి కళాశాల కరెస్పాండెంట్ కృపాకర్‌రెడ్డి, మిరియాల రాజేందర్ కుమార్, సయ్యద్ కుతుబుద్దీన్, శ్రవణ్‌కుమార్, జమీల్ అహ్మద్ ఇమామ్, పాష రయాన్, షరీఫ్, షాప్ నిర్వాహకులు కుటుంబ సభ్యులు లాయిడ్ కంపెనీ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టుకున్న ఎస్ఓటి పోలీసులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం సోమారం గ్రామం నుంచి పుట్టగూడెం గ్రామం వైపు పిడిఎస్ రేషన్ బియ్యం అశోక్ లే లాండ్ వాహనంలో బుధవారం తరలిస్తున్న మూడవత్ హరి, మూడవత్ ఆలియాలు ఇద్దరు అక్రమంగా తరలిస్తున్న సుమారుగా 49 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను సాయంత్రం ఐదు గంటల సమయంలో బొందుగుల గ్రామపంచాయతీ వద్ద ఎస్ఓటి పోలీసులు పట్టుకుని వారిద్దరిని పిడిఎస్ రైస్ వాహనంను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ సుధాకర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డాక్టరేట్ అందుకున్న బేగంపేట వాసి దేవి రమేష్

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన దేవీ రమేష్ పురస్కారం పొందాడు. సామాన్య కుటుంబం నుండి ఎదిగి డాక్టర్ బిరుదు అందుకున్న దేవి రమేష్‌కి బేగంపేట గ్రామ సర్పంచి పంబ కర్త కరుణాకర్ అభినందనలు తెలిపారు. ఇప్పటివరకు బేగంపేట గ్రామంలో డాక్టరేట్ అందుకున్న వారిలో మూడవ వ్యక్తిగా దేవి రమేష్ నిలిచారు. గతంలో డాక్టర్ బిరుదు అందుకున్న వారిలో మాదిరెడ్డి జంగారెడ్డి, చెక్కిలం నాగరాజులు ఉన్నారు.

## ఈనెల 20న రాజాపేటలో భువనగిరి ఇస్కాన్ బృందంచే సత్సంగం

రాజాపేట ప్రభాతవార్త:

అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ పురస్కరించుకొని జనవరి 20వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు భువనగిరి ఇస్కాన్ బృందంచే రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సత్సంగ కార్యక్రము నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు మార్త వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఆయన విలేకరులకు వివరాలు చెబుతూ సాయంత్రం 6 గంటలకు హరినామ సంకీర్తన, 6.45 గంటలకు భగవద్గీత మానవ జీవితం యొక్క ప్రాథమిక లక్ష్యంపై ప్రాథమిక ప్రవచనము, 7.50 మహా ప్రసాద వితరణ కార్యక్రమాలుంటాయన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని భగవంతుని కృపకి పాత్రులు కాగలరని ఆశిస్తూ ఆహ్వానిస్తున్నామన్నారు. బంధు, మిత్ర సపరివారముగా ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని మార్త వెంకటేష్ కోరారు.

## డాక్టరేట్ అందుకున్న రమేష్‌కు బాల్య స్నేహితుల సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన దేవి యాదగిరి కుమారుడు దేవి రమేష్ ఈనెల 5వ తేదీన జెఎన్‌టీయు యూనివర్సిటీ హైదరాబాదులో జరిగిన 12వ కన్వకేషన్‌లో ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్ చేతుల మీదుగా ఫార్మసీ విభాగంలో జెఎన్‌టీయు యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రమేష్‌ను బాల్య స్నేహితులు అందరూ కలిసి సత్కరించినట్లు గురువారం తోటి స్నేహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్క శ్రీనివాస్, ఇంద్ల కరుణాకర్, చింతగారి యాదగిరి, మూల నర్సింహులు, నీల రమేష్, మూల శ్రీను, వలబోజు రమేష్ పాల్గొన్నారు.

# అభివృద్ధిపై పోరాటం ప్రారంభమైంది, మీరంతా నా వెంట ఉండాలి

**-ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్**




*కురవి,జనవరి18,(ప్రభాతవార్త)*

డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధిపై ఇప్పుడే నా పోరాటం ప్రారంభమైందని మీరంతా నా వెంట ఉండాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. గురువారం స్థానిక సిపిఐ కార్యా లయ ంలో సిపిఐ నాయకులు నల్లు సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు స్వేచ్ఛ కోరుకున్నారని అందుకే నన్ను గెలిపించా రన్నారు. విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలో చించాలని అప్పుడే నవసమాజం నిర్మాణ మవు తుందన్నారు. నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషిచేశారని వారందరిని కంటికి రెప్పలా కాపాడు కుంటానన్నారు. పార్టీలక తీతంగా ప్రభుత్వ పథకాలు అందేలా కృషిచేస్తా నన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ఎలా అయితే పనిచేశారో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా యుద్ధసైని కుల్లా పని చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షుడు అంబటి వీర భద్ర రావు, నారా యణ రాజేందర్ కుమార్, బాల గాని శ్రీనివాస్‌గౌడ్, రాచంద్రు నాయక్, ఎర్ర నాగేశ్వర్ రావు, వీరన్న, వీర భద్రం, పలువురు కాంగ్రెస్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# కార్మికశాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసిన లేబర్ కమీషనర్

*నర్సంపేట, జనవరి 18, (ప్రభాతవార్త)*

నర్సంపేట సహాయ కార్మిక శాఖ కార్యాల యంలో ఉన్న పలు సమస్యలపై భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి అనుబంధ టీఎస్‌బీ వోసీడబ్ల్యు జిల్లా కార్యదర్శి గోవర్ధన్ మియా పురం ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అంది ంచారు. ఇట్టి విషయమై నర్సంపేట సహాయ కార్మిక అధికారిపై విచారణ జరపవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కార్మిక కమీషనర్(డీసీఎల్) రమేష్ బాబుకు దరఖాస్తులు పెండిం గ్‌లో ఉండటం, అధికారులు కార్యాల యంలో అందుబాటులో ఉండకపోవడంతో నర్సంపేట కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కార్మిక సంఘం నాయకులతో మాట్లాడి ఇకపై కార్మికులు చేసుకున్న దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోవర్ధన్, మీయపురం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేషం, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ నాయ కులు బుర్రి అంజ నేయులు, బీఎస్‌పీ నుండి బుర్రి సాగర్, కొమ్ముల, ప్రైవేటు ఎలక్ట్రీషియన్ సంఘం అద్యక్షులు బూరగాని సారయ్య, కోదాటి



మోహన్, చేరాల గోవర్ధన్, విశ్వకర్మ సంఘం నుండి అలుగోజు వెంకట నారాయణ, కల్వచెర్ల సుధాకర్, వద్దెర సంఘం నుండి బొంత రవి, కార్మికులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు ములుగు పంచాయతీ పాలకమండలి సన్మానం

*ములుగు, జనవరి 18, (ప్రభాతవార్త) :*

ములుగు గ్రామపంచాయతీ పాలకమండలి గ్రామ సర్పంచ్ బండారి నిర్మల హరినాథం ఆధ్వర్యంలో గురువారం పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ను ములుగు పంచాయతీ ఆవరణలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. శ్రీజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదట సన్మాన కార్యక్రమానికి హాజరైన మంత్రి దనసరి అనసూయ సీతక్కను, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలకు వేద పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం సర్పంచ్ నిర్మల హరినాథం ఆధ్వర్యంలో పాలకమండలి







సీతక్కను శాలువాతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో ప్రతి కుటుంబంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. ములుగును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళతానని, జిల్లాలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో మోడల్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, శిధిలావస్థలో ఉన్న బస్టాండ్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతానని ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుండి మంత్రిగా సీతక్క ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా ఉన్నారని అన్నారు. క్లిష్ట పరిస్థితిలో సైతం నేను ఉన్నానని ఎంతో మందికి అండగా ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉండటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ప్రసూన రాణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డీఎల్‌పిఓ స్వరూప రాణి, ఉప సర్పంచ్ వంగ సుమలత, పంచాయతీ పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.

## 23వరకు పదోవతరగతి

# ఎన్ఆర్ఎస్ గడువు

*మహబూబాబాద్‌రూరల్, (ప్రభాతవార్త)*

ఈ నెల 23వరకు పదోవతరగతి ఎన్ఆర్ఎస్ కరెక్షన్ గడువు ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు గురువారం ఒక ప్రకటనలో పెర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇప్పటి వరకు సబ్‌మిట్ చేసిన ఎన్ఆర్ఎస్ విష యంలో ఏమైనా తప్పులు ఉన్నట్లైతే విద్యార్థికి సంబం దించినవి గాని, మీడియం, సబ్జెక్టుల విష యంలో గాని ఉన్నట్లైతే యుడైస్ ద్వారా కరెక్షన్ చేసుకొని స్క్రీన్‌షాట్ తీసుకొని తర్వాత సంబందిత పిఎన్ఆర్ ప్రింట్ చేసుకొని కరెక్షన్‌ను రెడ్‌పెన్‌తో కరెక్షన్ చేసి ఎంఈవో సంతకం చేసి జిల్లా కార్యాల యంలో ఈ నెల 23లోగా ఇవ్వాలని ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు సూచించారు. పూర్తి వివరాలకు ఎసిజిఈ మందుల శ్రీరాము లును సంప్రదించాలని కోరారు.

# ఘనంగా ఎన్‌టిఆర్‌కు నివాళులు

*నార్కట్‌పల్లి, జనవరి 18 (ప్రభాతవార్త)*

తెలుగువారి అభిమానాన్ని చూరగొన్న మహానుడు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంటు కార్యదర్శి లింగాల యాదయ్య, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో చెన్నారం సత్తయ్య, చింతరాజు , చింత లక్ష్మణ్, లింగాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకన్న మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, జనవరి 18 (ప్రభాతవార్త)*



మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన మేడిపల్లి వెంకన్న అనారోగ్యంతో అకాల మరణం చెందగా మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వెంకన్న మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కలిగించారు.ఆలయన మరణం కుటుంబానికి తీరని లోటని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన అన్నారు.

# రామునికి కార్యానికి ఉడుత సహాయం...

*నార్కట్‌పల్లి, జనవరి 18 (ప్రభాతవార్త)*

శ్రీరాముని కార్యమంటేనే సకల లోక శుభకరము. శ్రీరాముని పనిలో ఉడుత సహాయంగా చిన్నారులు రాముని అక్షింతల వంపిణీకి సంబంధించి నార్కట్ పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న రామభక్తులకు తమ వంతు ఉడుత సహాయంగా చిన్నారులు దారి వెంట నిలుచుని అందరికీ చల్లని నీరు, పానీయాలను అందించి వారి దాహార్తిని తీరుస్తూ తమ భక్తిని చాటుకున్నారు. చిన్నారులు రాముని పట్ల తమ భక్తని చాటుకున్న తీరు అందరినీ ఆకట్టుకున్నది.



# ప్రమాదాలను అరికట్టడానికి స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

*నార్కట్‌పల్లి, జనవరి 18 (ప్రభాతవార్త)*



నిత్యం ఎదో ఒక ప్రమాదం చోటుచేసుకుంటూ ప్రజల ప్రాణాలకు అపాయకరంగా మారిని మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని రాంనగర్ కాలనీ రోడ్డుపై కార్లకు, బైక్‌లకు యాక్సిడెంట్‌లు జరుగుతుండా గ్రామ ప్రజలు స్థానిక సర్పంచ్ మేడి పుష్పలత శంకర్‌ను కోరగా వారు వెంటనే స్పందించి రైతు వేదిక నుండి కిరాణా షాపు (అడ్డంకి రోడ్డు) వరకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసే పనిని ప్రారంభించారు.గ్రామ ప్రజల సురక్షితే ముఖ్యం కాబట్టే పనిని వెంటనే ప్రార ంభించామని సర్పంచ్ అన్నారు.

# మాంసాహార దుకాణాలను మూసివేయాలి

*నార్కట్‌పల్లి, జనవరి 18 (ప్రభాతవార్త)*



ఈ నెల 22న దశాబ్దాలనాటి హిందువుల కల సాకారమవుతున్న సందర్భంగా అమోధ్యలో రామలల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం చోటుచేసుకుంటున్న సందర్భంగా పట్టణంలోని మాంసాహార దుకాణాలను మూసివేయాలని కోరుతూ పట్టణ వాసులు బుధవారం గ్రామపంచాయితీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు.

# నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ జయబాబుపై ఈనెల 23న అవిశ్వాసం






Whereas, a notice of intention to make a motion expressing want of confidence in Sri. Chandamalla Jayababu, Chairman, Nereducherla Municipal Council has been delivered to me as required under Section 46 of Andhra Pradesh Municipalities Act, 1965.*

Now, therefore, under the said Act, I hereby give notice that a meeting of the Municipal Council shall be held at the office of the Municipal Council on 23.01.2024 at 11:00 AM for consideration of the said motion of no confidence against the Chairperson.

A copy of the proposed motion of no confidence signed by (11) members is enclosed. I have personally verified the signatures of the members of the Municipal Council with the help of the records maintained in the office of the Municipal Council and found them to be correct.

Encl: (2)

Place: Suryapet

Date: .01.2024

Signature:
District Collector
Suryapet District

*Note: 1. Read with Section 37 of Telangana Municipalities Act, 2019,

Note: 2. Please refer common judgment of Hon'ble High Court in W.P.No.2516, 2525 etc., of 2023, Dt: 06.10.2023.

## ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ శిబిరాలకు వెళ్లనున్న కౌన్సిలర్లు

**నేరేడుచర్లటౌన్ జనవరి 18 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబుపై కౌన్సిలర్ల దరఖాస్తు మేరకు ఈనెల 23న అవిశ్వాస సమావేశాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు ఉత్తర్వులు జారీ చేశారు. నేరేడుచర్ల మున్సిపల్‌పరిధిలో 15వార్డుల కు గాను 13వ వార్డు కౌన్సిలర్ చల్లా శ్రీలతారెడ్డి వైస్ చైర్మన్, కౌన్సిలర్ పదవులకు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో హుజూర్‌నగర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన విషయం విదితమే. దీంతో 14 మంది కౌన్సిలర్లకుగాను డిసెంబర్ 13న 1వ వార్డ్ కౌన్సిలర్ కొణతం చిన వెంకటరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్, సిపిఎం, బిఆర్ఎస్ కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, అలక సరిత, కొదమగుండ్ల సరిత, అమరవరపు లలితా భరత్, నూకల సుగుణమ్మ, బచ్చలకూరి ప్రకాశ్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, వేమూరి నాగవేణి,కుంకు సులోచనలు మున్సిపల్ చైర్మన్ అవిశ్వాసం కోసం మొదట జిల్లా కలెక్టర్‌కు, నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్‌కు దరఖాస్తు చేసుకోగా ఎన్నికల అధికారిగా హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయగా ఆర్డీవో ఈనెల 11న అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీచేయగా సాంకేతిక కారణాల వల్లన ఈ సమావేశాన్ని నిర్వహించలేకపోయారు. తిరిగి కౌన్సిలర్లు మరొకసారి జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా కలెక్టర్ తిరిగి ఈనెల 23న అవిశ్వాస సమావేశం ఏర్పాటుచేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. నేరేడుచర్ల మేజర్ గ్రామపంచాయితీని గత ప్రభుత్వం 2018వ సంవత్సరంలో నూతన మున్సిపాల్టీగా ఏర్పాటు చేసింది. 2020 సంవత్సరంలో 15 వార్డులకు ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ 7, బిఆర్ఎస్ పార్టీ 7, సిపిఎంపార్టీ 1 వార్డులో విజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ కూటమికి 8 కౌన్సిలర్లు, బిఆర్ఎస్‌పార్టీకి 7గురు కౌన్సిలర్లు ఉండగా మున్సిపల్ చట్టాలను ఉపయోగించుకొని బిఆర్ఎస్ పార్టీ అప్పటి శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీలు షేర్ సుభాష్‌రెడ్డి, బోడికుంట వెంకటేశ్వర్లును ఎక్స్ అఫిషియల్ సభ్యులుగా నమోదు చేయించారు. కాంగ్రెస్‌పార్టీ అప్పటి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కెవిపి రామచంద్రరావులను ఎక్స్ అఫిషియల్ సభ్యులుగా నమోదు చేయించి ఎన్నికలు నిర్వహించగా బిఆర్ఎస్ పార్టీకి ఎక్కువ సభ్యులు ఉండటంతో బిఆర్ఎస్ నుండి చందమల్ల జయబాబు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఓటమి చెందగా ఆయన ఓటు పదవీకాలం పూర్తికావడంతో ఎమ్మెల్సీలు షేరిసుభాష్‌రెడ్డి, బోడిగుంట వెంకటేశ్వర్లు ఓటు హక్కును కోల్పోయారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికలలో హుజూర్‌నగర్ శాసన సభ్యులుగా ఎన్నిక కావడంతో ఇటీవల ఎంపి పదవికి రాజీనామా చేయడంతో రాజ్యసభ సభ్యుడు కెవిపి. రామచంద్రరావు పదవీకాలం పూర్తికావడంతో ఓటు హక్కును కోల్పోయారు. ఇటీవల కౌన్సిలర్లు అలక సరిత, షేక్ షహనాజ్, షేక్ బాషాలు కాంగ్రెస్‌పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ ఏర్పడింది. కొంతకాలంనుండి చైర్మన్‌పై స్వపక్ష, విపక్ష కౌన్సిలర్లకు విభేధాలు తలెత్తి పతాకస్థాయికి చేరుకున్నాయి. దీనికితోడు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో మున్సిపాల్టీలో రాజకీయ సమీకరణాలు మారడంతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లతోపాటు అసమ్మతిగా ఉన్న బిఆర్ఎస్ కౌన్సిలర్ కలిపి చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని నిర్ణయించుకొని దరఖాస్తు చేసుకోగా ఈనెల 23న ఉదయం 11 గం.లకు మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబుపై అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అవిశ్వాస సమావేశంపై నేరేడుచర్లలో చర్చనీయాంశమైంది. అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించడం కోసం కౌన్సిలర్లను శిబిరాలకు తరలించనున్నట్లు తెలిసింది.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి



**తుర్కపల్లి ప్రభాతవార్త:**

2024 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ జెండాగే హనుమంతు కొండిబా అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్పెషల్ సమ్మరీ రివిజన్లఓ భాగంగా ఫామ్ 6,7 దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, మార్పులు, చేర్పులకకు సంబంధించి ఈనెల 22వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరణ ఉన్నందున క్షేత్రస్థాయిలో ఇంటింటికి సర్వే ద్వారా పరిశీలించి నివాసం ఉన్నవారికి ఓటు హక్కు కల్పించాలని, నివాసరం మారిన వారిని ఫారం 8 ద్వారా దరఖాస్తు చేయించాలని అన్నారు. అలాగే వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదు దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులను సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి పెండింగులు ఉండవద్దని, పనులు రికార్డులను సకాలంలో నమోదు చేసి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ రికార్డులను రిజిస్టర్లను జాగ్రత్తగా నిర్వహించాలని, కార్యాలయాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీఓ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో కేంద్ర మంత్రి పర్యటన

## పులిచర్లలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్‌పాండే నల్గొండ జిల్లాలో ఒక్కరోజు పర్యటన కోసం వస్తున్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారంకోసం నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం ఇక్కడకు రానున్నారు. పెద్దవూర మండలం పులిచర్లలో సాయంత్రం 3 గంటలకు ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో ఆయన పాల్గొంటారు.కేంద్రప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో మాట్లాడతారు.కేంద్ర పథకాలపై ముద్రించిన కరపత్రాలు,పుస్తకాలు విడుదల చేస్తారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రతి గ్రామానికి వెళ్తోంది. వీడియో వాహనాల ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోడీ సందేశం వినిపించడంతోపాటు ఆయా ప్రభుత్వశాఖలు అర్హులైనవారి నుంచి దరఖాస్తులు స్వీకరించి మంజూరు చేస్తారు. 2047నాటికి పూర్తి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దటం ఈ కార్యక్రమం ఉద్దేశం అని ప్రధాని మోడీ ప్రకటించారు.

# వరాలిచ్చి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న ప్రభుత్వ విఫ్‌కు కృతజ్ఞతలు

## ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్యుల సభ నిర్వహణ కమిటీ

**రాజాపేట ప్రభాతవార్త:**

ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభినందన ఆత్మీయ సన్మాన సభ నిర్వాహణ ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్య సభ్యులు గురువారం బీర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ ఫలాలన్ని అర్హులైన ఆర్యవైశ్యులకు తప్పఉండా అందేందుకు కృషి చేయనున్నట్లు బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఆర్యవైశ్యుల గొప్పతనాన్ని కీర్తిస్తూ, మంచితనంకు మారుపేరుగా ఆర్యవైశ్యులను బీర్ల ఐలయ్య అభినందించడం ఎంతో ఆనందించదగ్గ విషయం అన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుండి బాధ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు, నాయకులు, ఆర్యవైశ్యులు ఊహించిన దానికంటే అధికంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్యుల ఐక్యతను చాటి చెప్పిందన్నారు. ఆర్యవైశ్యుల ఆడపడుచు టీపీసీసీ అధికార ప్రతినిధి, ఆర్యవైశ్య మై లవ్ విభాగం కోశాధికారి కల్వ సుజాత కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఆర్యవైశ్యులకు మరింత బలాన్ని ప్రోత్సాహాన్ని అందించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్య నిర్వాహకులు బెజుగం రాజేశ్వర్, కొడిత్యాల నరేందర్, చందా సాయిబాబా, తడక వెంకటేశం, కోకల రవి, పులిగిల్ల శివ నాగేందర్, బెజిగం శివకుమార్, నువ్వుల రమేష్, పెద్ది శ్రీనివాస్, మార్త వెంకటేశం, గట్టు రాజయ్య, అబ్బా వెంకటేశం, కొండూరు శేఖర్, పొద్దుటూరు నరసింహారావు, ఎస్ఎల్ఎన్ఎస్ రైస్ మిల్ పార్ట్నర్స్ పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన రాంపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

67వ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ స్టాప్ బాల్ పోటీలకు తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ నుండి ఈ నెల 17 నుండి 19 వరకు నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ నందు నిర్వహించిన పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు స్వాతిక, హారిక, శ్రీ మల్లికాలు ఎంపికయ్యారు. విద్యార్థులు ఎంపిక అవడం పట్ల విద్యార్థులను ప్రిన్సిపాల్ మధు ప్రకాష్ నేత, పిడి పల్లె రమేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.



# అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**సంస్థాన్‌నారాయణపురం, ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండలంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి గురువారం పర్యటించారు. నారాయణపురంలోని పొర్లగడ్డతండా, వావిళ్లపల్లిలో వాటర్‌షెడ్ ట్యాంకులను పరిశీలించారు. వాటర్ షెడ్ పనులను, లబ్దిపొందే రైతుల వివరాలను ప్రాజెక్ట ఆఫీసర్ ఇనాయక్ అలీని, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా జనగాం మెగా వాటర్ షెడ్ పిఎంకెఎస్‌వై 2.0 కింద మంజూరు అయి పూర్తి అయినట్బ్యంటి ఊర కుంటలు, పొర్లగడ్డతండాలో రూ.9 లక్షలతో, వావిళ్లపల్లిలోని రామస్వామిగుట్ట దగ్గర రూ.8 లక్షలతో నిర్మించిన పనులను అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆవుల రాములు, ఎంపిఓ నర్సింహారావు, ఎపిఓ ప్రశాంతి, ఈసి లహరి, టిఎ సైదులు, సర్పంచులు పాపయ్య, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.